జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 20 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 251 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

- దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుంది
- అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలి
- దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ



**అమరావతి**

రాష్ట్రంలో జూన్ 12 తరువాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. - మిగతా3లో



## పీఎం ఆవాస్ యోజన గడువు పొడిగింపు

- 'మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' నిర్ణయం
- జూన్ 25, 2015న ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అర్బన్
- మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం
- పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలు ఇళ్లను నిర్మించుకోవడానికి కేంద్ర సహాయం అందించే స్కీమ్.



7

## వక్ఫ్ పరిరక్షణ జేపీసీ కన్వీనర్‌గా 13 వార్డ్ కౌన్సిలర్ ఎన్నిక



## రోడ్డు దాటుతూ.... అనంత లోకాలకు

బాలుడిని ఢీ కొట్టిన ద్విచక్రవాహనం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

# రూ. 10 లక్షలలోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

- ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు రూ.344 కోట్లు
- టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలు, అధికారులకు సూచించిన మంత్రి నిమ్మల



**అమరావతి**

సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ. 10 లక్షల లోపు విలువ చేసే పనులు చేసుకోవచ్చని నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వెల్లడించారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.344 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈనెలాఖరు నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు పనులపై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓ అండ్ ఎం పనుల ప్రాధాన్యతను దష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంత పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయటం ముదావహమన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభానికి ముందు అంటే, నేటి నుంచి కేవలం పది పన్నెండు రోజులు - మిగతా3లో

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు



- ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చాం
- దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెల్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుంది
- రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు



## మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'

- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలి
- తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు.

**విశాఖ**

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటి వరకూ ఆ పథకం ప్రస్తావన తీసుకురాకపోవడంపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ - మిగతా3లో



## హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు
- విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ
- న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలి



## వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ
- రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరం
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో అంతర్గత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని, తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. - మిగతా3లో

# అద్భుత క్షేత్రం కాళేశ్వరం

- సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు ఏ మూలకు సరిపోతాయి
- పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వం ఫెయిలైంది.
- కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చాం
- 50 లక్షల మంది భక్తులకు ఏర్పాట్లు చేయలేకపోయారు.
- బీజేపీ అధికారంలో ఉంటే పుష్కరాలను దక్షిణాది మొత్తం పండుగలా నిర్వహించే వాళ్లం
- కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి



**జయశంకర్ భూపాలపల్లి**

కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్‌లో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన - మిగతా3లో

# హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్



దిల్లీ: కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇందులోభాగంగా.. హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ పూర్తిస్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగంలో చేరిన తేదీ, ఇతర విషయాలతో సంబంధం లేకుండా మాజీ న్యాయమూర్తులకు పెన్షన్ ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయమూర్తులకు, అన్ని జిల్లాల న్యాయమూర్తులకు పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు సమానంగా ఉండాలని స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి అభిప్రాయం వ్యక్తంచేశారు. శాశ్వత, అదనపు న్యాయమూర్తుల మధ్య ఎటువంటి తేడాను చూపకూడదని పేర్కొన్నారు. వితంతువులు, ఇతర ఆధారపడిన వారికి గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్ వంటి ప్రయోజనాలు కూడా అందరు న్యాయమూర్తులకు ఒకేరకంగా అందించాలన్నారు. టెర్మినల్ ప్రయోజనాల కోసం పదవీవిరమణ తర్వాత న్యాయమూర్తుల మధ్య ఎటువంటి వివక్ష చూపినా అది ఆర్టికల్ 14ను ఉల్లంఘించినట్లు అవుతుందని సీజేఐ పేర్కొన్నారు. అందువల్ల అన్ని హైకోర్టుల న్యాయమూర్తులు.. వారు ఎప్పుడు ప్రవేశించారనే దానితో సంబంధం లేకుండా పూర్తి పెన్షన్ పొందడానికి అర్హులని అన్నారు. ఇకపై అన్ని హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షల పెన్షన్.. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులకు రూ.13.5 లక్షల పూర్తి పెన్షన్ చెల్లించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# బెంగళూరులో భారీ వర్షం.. కర్ణాటక అతలాకుతలం



**బెంగళూరు:** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజులు పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోవైపు.. రెండు రోజులుగా కర్నాటకలో భారీ వర్షం కురుస్తోంది. ఆదివారం బెంగళూరు నగరంలో ఈ సీజన్‌లోనే అతిపెద్ద వర్షపాతం నమోదైంది. దీంతో, రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఈ క్రమంలో సహాయక చర్యలను పరిశీలించేందుకు వరద నీటిలోనే ఎమ్మెల్యే జేసీబీపై వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా వర్షం (%ఝఱఅ%) కురవడంతో వరదలు వచ్చాయి. మాన్యత టెక్ పార్క్, హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హెూరమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డులో ప్రాంతాలు నీట మునిగాయి. బెంగళూరు రూరల్, కోలార్, చిక్కబళ్లాపూర్, రామనగర, మైసూరు, హాసన్, తుమకూరు మరియు ఇతర జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. యలహంక, కేఆర్‌పురం, ఇతర ప్రాంతాల్లో నీరు ఇళ్లలోకి చేరడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బస్వరావు సహాయక చర్యలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోకి జేసీబీపై వెళ్లారు. స్థానికులను పరామర్శించి.. వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

22 జిల్లాలకు ఎల్లో అలర్ట్..

బెంగళూరు సహా 22 జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది. మే 22 వరకు ఉడిపి, బెలగావి, ధారవాడ, గడగ్, హావేరి ప్రాంతాల్లో 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దాదాపు వారం రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు ప్రయాణించవద్దని సూచించింది.

# జన్‌సురాజ్ పార్టీ తొలి అధ్యక్షుడిని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్



**పాట్నా:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ తమ పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిని సోమవారంనాడు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ ఉదయ్ సింగ్ ను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పూర్తి స్థాయిలో జన్ సురాజ్ పార్టీ అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక నియామకం చేశారు. పూర్ణియాకు రెండు సార్లు ఎంపీగా పని చేసిన ఉదయ్ సింగ్ 2019లో బీజేపీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పప్పూ యాదవ్‌కు సపోర్ట్ చేశారు. ప్రశాంత్ కిషోర్ గత ఏడాది అక్టోబర్ 2న 'సున్ సూరాజ్' పార్టీని ప్రారంభించారు. పూర్తి స్థాయి అధ్యక్షుడు లేకుండానే పార్టీని ప్రారంభించిన ఆయన... పార్టీలో తాను ఎలాంటి పదవుల్లోనూ ఉండటం లేదని స్పష్టం చేశారు. పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఐపీఎస్ అధికారి మనోజ్ భారతిని నియమించారు. కాగా, జన్‌సురాజ్ పార్టీ గత ఏడాది బీహార్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఒక్కటీ గెలుచుకులేకపోయింది. డిపాజిట్ సైతం కోల్పోయింది. ఉప ఎన్నికలు జరిగిన నాలుగు అసెంబ్లీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఇమామ్‌గంజ్ నియోజకవర్గాన్ని తిరిగి నిలబెట్టుకోగా, తరారి, రామ్‌గఢ్, బెలగంజ్ నియోజకవర్గాలను ఇండియా కూటమి నుంచి తమ ఖాతాలోకి వేసుకుంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# జ్యోతి మల్హోత్రా కేసులో సంచలన విషయాలు.. హైదరాబాద్, పూరీలో ఏం జరిగింది?



ఢిల్లీ: దాయాది పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తూ పలువురు భారతీయులు అరెస్ట్ అవుతున్నారు. ఇప్పటికే హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ కాగా, తాజాగా యూపీకి చెందిన షహజాద్ అనే వ్యక్తిని.. అధికారులు అరెస్టు చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఉంటూ పాకిస్తాన్ కు కీలక సమాచారాన్ని అందిస్తున్నట్లు గుర్తించి అతన్ని అరెస్టు చేశారు. మరోవైపు.. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్‌లోనూ జ్యోతి మల్హోత్రా జాడలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు విచారణలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతానికి వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఒకసారి చైనాకూ వెళ్లొచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. పహల్గాం సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలోని అధికారి డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు గుర్తించారు. దీనిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. జ్యోతి మల్హోత్రా జాడలు హైదరాబాద్‌లోనూ కనిపించాయి. 2023 సెప్టెంబరులో ప్రధాని మోదీ వర్చువల్‌గా హైదరాబాద్-బెంగళూరు వందేభారత్ రైలును ప్రారంభించిన సమయంలో ఆమె హడావుడి చేశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అప్పటి గవర్నర్ తమిళిసైతోపాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్న కార్యక్రమంలో యూట్యూబర్‌గా వీడియోలు చేస్తూ హల్‌చల్ చేశారు. తాజాగా ఆమె అరెస్ట్ కావడంతో అప్పటి ఆమె వీడియోలు, చిత్రాలు తాజాగా సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, హైదరాబాద్ వచ్చిన సమయంలో ఆమె ఎవరినైనా కలిశారా? కలిస్తే అక్కడ ఏమైనా వీడియోలు తీశారా? అన్న కోణాల్లో నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. తాజాగా జ్యోతి మల్హోత్రాతో పూరీకి చెందిన మరో యూట్యూబర్ ప్రియాంక సేనాపతికి ఉన్న సంబంధంపై ఒడిశా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పాక్‌కు గూఢచర్యం కేసులో జ్యోతితోపాటు ఆమెకు సహకరించిన మరో ఆరుగురిని హర్యానా పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలి సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించగా, ఆమెకు ఒడిశాలోని పూరీకి చెందిన ప్రియాంకతో సన్నిహిత సంబంధాలున్నట్లు గుర్తించారు. ఆ విషయాన్ని పూరీ పోలీసు యంత్రాంగానికి తెలియజేయడంతో ఎస్పీ వినీత్ అగర్వాల్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది.

రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని..పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడం వల్ల దాయాది దేశం ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆరోపించారు.

## పీఎం ఆవాస్ యోజన గడువు పొడిగింపు



సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలని అందరూ అనుకుంటారు. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఇల్లు కట్టుకోవడం బహుశా అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అలాంటి వారికోసం కేంద్ర ప్రభుత్వం.. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ స్కీమ్ తీసుకొచ్చింది. ఈ పథకం గడువును పొడిగిస్తూ 'మినిస్ట్రీ ఆఫ్ హెూసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' నిర్ణయం తీసుకుంది. జూన్ 25, 2015న ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అర్బన్ గడువును.. 2025 డిసెంబర్ 30, 2025 వరకు పొడిగించారు. దీనివల్ల మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. లబ్ధిదారులు తమ గృహ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోగలరు. 2022 మార్చి 31 నాటికి మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ఈ గడువును పెంచడం జరిగింది.

**పీఎంఏవై-యూ 2.0**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 అనేది.. పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలు ఇళ్లను నిర్మించుకోవడానికి కేంద్ర సహాయం అందించే స్కీమ్. ఆర్థికంగా వెనుకబడినవారు, తక్కువ ఆదాయ మార్గాలు ఉన్నవారు, దేశంలో ఎక్కడా సొంత పక్కా ఇల్లు లేని కుటుంబాలు ఈ పథకానికి అర్హులు.

## మరో పాక్ గూఢచారి నెట్‌వర్క్ గుట్టురట్టు.. ఆపరేషన్ సిందూర్ వివరాలు లీక్ చేసిన ఇద్దరు అరెస్ట్



**చండీగఢ్:** పాకిస్థాన్‌కు రహస్యాలు చేరవేసే మరో గూఢచార నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు కీలక సమాచారాన్ని లీక్ చేసిన ఇద్దరిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురుదాస్‌పూర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, కరణ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. 19 నుంచి 20 ఏళ్ల వయస్సున్న ఇద్దరు యువకులు ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలతోపాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్‌లో సైనిక దళాల కదలికలు, కీలకమైన వ్యూహాత్మక ప్రదేశాల సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐకు అందించారని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు. నిఘా సంస్థల సమాచారం ఆధారంగా వారి మొబైల్ ఫోన్లు పరిశీలించగా పాక్‌కు గూఢచర్యం వహిస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. కాగా, మూడు మొబైల్ ఫోన్లు, ఎనిమిది లైవ్ కార్ట్రిడ్జ్‌లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారి బ్యాంకు ఖాతాలకు లక్ష బదిలీ అయ్యిందని బోర్డర్ రేంజ్ డీఐజీ సతీందర్ సింగ్ చెప్పారు. గత 20 రోజులుగా పాకిస్థాన్‌కు రహస్య సమాచారాన్ని వారు లీక్ చేస్తున్నారని ఆరోపించారు. గురుదాస్‌పూర్ పోలీసులు దీనిని ఛేదించారని తెలిపారు. నిందితులైన యువకులు డ్రగ్స్‌కు బానిస అయ్యారని అన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలిసే అవకాశమున్నదని వెల్లడించారు.

## షాషీ జామా మసీదులో సర్వే కొనసాగుతుంది: అలహాబాద్ హైకోర్టు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో ఉన్న షాషీ జామా మసీదు సర్వేలో కీలక పరిణామం చోటు చేసుకుంది. షాహీ జామా మసీదు సర్వే నిర్వహించాలన్న 2024 నవంబర్‌లో ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్ని నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. షాహీ జామా మసీదు సర్వే నిర్వహించాలని ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్ని నిలిపివేయాలని కోరుతూ ముస్లిం సంస్థ ప్రతినిధులు అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై సోమవారం (మే19) అలహాబాద్ హైకోర్టు విచారణ చేపట్టింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులు నిలిపివేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసింది. సర్వే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# మహిళలకు ఫ్రీ బస్సు పథకానికి ముహూర్తం ఏంటి?'

-మొదటిపేజీ తరువాయి

అమలు చేయడానికి ముహూర్తం ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు హామీ ఇచ్చిన మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చెయ్యాలని వైఎస్సార్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని బొత్స తెలిపారు. సోమవారం విశాఖ నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన బొత్స.. ' తల్లికి వందనం ఇస్తారో ఇవ్వరో తెలియదు. ఆడబిడ్డ నిధి పథకం అమలుకు %జూ%4కి సంబంధం ఏమిటి?, %జూ%4 కి పథకాలకు లింక్ పెట్టడం ఏమిటి..? , లబ్ధిదారులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది. ఈ పథకం అమలు చేయనట్టేనా.. ఆడ బిడ్డ నిధి పథకంపై కూటమి నేతలు స్పందించాలి. ఇస్తారో ఇవ్వరో కూటమి ప్రభుత్వం చెప్పాలి. రాష్ట్రంలో మహిళలు అందరూ ఆలోచించాలి. ప్రభుత్వ డొంక తిరుగుడు వ్యవహారాన్ని గమనించాలి. ఆడ బిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి. లేదంటే మహిళలను మోసం చేసిన వారు



అవుతారు. విశాఖ ప్రజలు అభివృద్ధికి దూరంగా ఉన్నారు. 6 నెలలుగా జీవీఎంసీ కమిషనర్ లేరు.కీలకమైన జీవీఎంసీ కమిషనర్ స్థానాన్ని భర్తీ చేయకపోవడం దురదృష్టం. కూటమి ప్రభుత్వానికి అధికారం, దోచుకోవడం మాత్రమే అవసరం. కూటమి పార్టీల మధ్య సంఖ్యత లేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేసే ఆలోచనే తప్ప ప్రజా సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవు. పోలీసులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని అబాసూపాలు చేస్తుంది. ఏడాది పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. అన్ని వ్యవస్థలను ప్రభుత్వం చేతిలో పెట్టుకుని చట్టాన్ని చుట్టంగా చేసుకున్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు నష్టపోతారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం తరువాత మోసం చెయ్యడం బాబుకి అలవాటే' అని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.

# కుడి, ఎడమ చేతులకు సంకెళ్లేగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా



వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# మద్యం స్కామ్ అరెస్ట్‌లు ఎవరు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ లో మద్యం స్కామ్ కేసు విచారణ వేగం అందుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఏడుగురు అరెస్ట్ అయ్యారు. కీలక నిందితులందరీని అరెస్ట్ చేశారు. 2019 -2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల నిర్వహణ, డిస్టలరీ నుంచి కొనుగోలు విషయంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వమే లిక్కర్ దుకాణాలను నిర్వహించడంతో పాటు డిజిటల్ పేమెంట్ కు అంగీకరించకపవడంపై కూడా పలు అనుమానాలు తలెత్తాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం స్కామ్ పై స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. దాదాపు పది వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈడీ కూడా ఎంటర్ కావడంతో... దీంతో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా దీనిపై విచారణకు సిద్ధమయ్యారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ అధికారులు కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ నాటి ముఖ్యమంత్రి జగన్ కు దగ్గరగా ఉండి, కోటరీలో ప్రధానంగా ఉన్నవారిని కూటమి ప్రభుత్వం తొలుత టార్గెట్ చేసిందన్న ప్రచారం ఊపందుకుంది. విజయసాయిరెడ్డి వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన ఇచ్చిన ఆధారాల మేరకు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు తర్వాత వరసగా దిలీప్ ను అరెస్ట్ చేశారు. గోవిందప్ప బాలాజీని మైసూరులో అరెస్ట్ చేసి తీసుకు వచ్చారు. వీరితో పాటు రాజ్ కసిరెడ్డితో సంబంధమున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి కూడా ఉన్నారు. అయితే సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో ఆయన అరెస్ట్ ఆగిందంటున్నారు. అయితే మిథున్ రెడ్డిని



ఇప్పటికే సిట్ అధికారులు విచారించారు. కానీ కీలకమైన నిందితులు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధమయినట్లు సమాచారం. ఈ కేసులో జగన్ ను ఏ క్షణమైనా అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని ప్రచారం ఏపీలో జరుగుతుంది. మద్యం స్కామ్ జగన్ మెడకు చుట్టుకుంటుందని తొలి నుంచి అందరూ భావిస్తుంది. నాడు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి యాభై మూడు రోజుల పాటు జైల్లో ఉంచిన నేపథ్యంలో ఈ నెలలోనే జగన్ అరెస్ట్ జరిగే అవకాశాలున్నాయంటున్నారు. . ఇప్పటికే గత ఐదేళ్ల పాటు జగన్ తో సన్నిహితంగా ఉన్నవారందరూ ఒక్కొక్కరుగా ఈ కేసులో అరెస్ట్ అవుతున్నారు. వారు కీలకమైన సమాచారం సిట్ అధికారులకు ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు కూడా జగన్ అరెస్ట్ అవుతారని వ్యాఖ్యానిస్తుండటం ఇందుకు అద్దంపడుతుంది. ఎన్నికలకు ముందుగానే అరెస్ట్ చేస్తే సింపతీ అన్నది రాకుండా పోతుందని, చంద్రబాబు నాటి అరెస్ట్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని అంటున్నారు. నిన్న మాజీ మంత్రి పేర్ని నేని, నేడు భూమన కరుణాకర్ రెడ్డి కూడా జగన్ ను అరెస్ట్ చేస్తారని చెప్పడం వెనక అదే కారణమంటున్నారు. అయితే జగన్ కూడా మానసికంగా అరెస్ట్ కు సిద్ధమయ్యారని వైసీపీ నేతలే చెబుతుండటం విశేషం

## జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

-మొదటిపేజీ తరువాయి

దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రూ. 10 లక్షల లోపు పనులు సాగునీటి సంఘాలు చేసుకోవచ్చు

-మొదటిపేజీ తరువాయి

మాత్రమే ఉన్నందున తక్షణం పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉందని మంత్రి సూచించారు. ఇందుకు సూపరిండెంట్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ చేయటం ద్వారానే సకాలంలో పూర్తి కాగలవన్నారు. 10 లక్షలు దాటిన పనులకు ఏడు రోజుల గడువులో పూర్తి చేసే విధంగా షార్ట్ టెండర్లు పిలవాలని సూచించారు. రూ 10 లక్షల లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చని రామానాయుడు తెలిపారు. ఆ రకంగా ఎక్కడికి అక్కడ సాగునీటి సంఘాలను చైతన్య పరచడం ద్వారా పనులు త్వరితగతిని పూర్తయ్యేలా చైతన్య పరచాలని ఇరిగేషన్ అధికారులకు, ఎమ్మెల్యేలకు సలహా ఇచ్చారు. గత ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులను గాలికి వదిలేసిందని మంత్రి విమర్శించారు. కాలవల్లో తట్ట మట్టి తీయలేదు అన్నారు. కనీస మరమ్మతులైన షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయడం మరిచిందన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు అన్నారు. గతంలో వందలు, వేల కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు డ్రైన్స్ నిర్మిస్తే, 2019లో వచ్చిన ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో కనీస మెయింటెనెన్స్ చేయకుండా గాలికి వదిలేసిందని మంత్రి రామానాయుడు విమర్శించారు. ఫలితంగా ఆ పనులన్నీ పాడు పడే పోయే విధంగా తయారయ్యాయి అని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నట్టు చెప్పారు. టెలికాన్ఫరెన్స్లో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, కడా కమిషనర్ రామసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి..

-మొదటిపేజీ తరువాయి

రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని లేఖలో పేర్కొన్నారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐసిస్‌తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘావర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలన్నారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటి వారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తం అవ్వాలని సూచించారు. ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపైనా ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి ఏపీ సహకారం తోడవుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## డిఎస్సీ విద్యార్థులకు ఉచితంగా బిట్స్ కలిగిన బుక్ లెట్

### విషయ నిపుణులు బాలరాజును అభినందించిన మంత్రి దుర్గేష్



అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన 'ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్' వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్ ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నఅభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్ తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. సమాజాభివద్ధిలో విద్యారంగానిది కీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఏపీకి ఆ ఆరు కుంకీ ఏనుగులు

**తిరుపతి :** కర్ణాటక ప్రభుత్వం ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు అంగీకరించింది. మే 21న ఈ ఏనుగులను అందించనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ, ఏడాది కాలంగా వివిధ మార్గాల్లో జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలించాయి. ఏపీకి 6 కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించిందికర్ణాటక కుంకీ ఏనుగులకు భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో అధిక డిమాండ్ ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరాఖండ్ సహా అనేక రాష్ట్రాలకు కర్ణాటక కుంకీ ఏనుగులను పంపిస్తుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ ఏనుగులకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఏడాది నుండి జరిగిన చర్చల తర్వాత ఇప్పుడు ఏపీకి ఆరు కుంకీ ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌కు మే 21న 6 కుంకీ ఏనుగులను పంపించనున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివవ్ తో ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై చర్చించారు. వీరి చర్చల ఫలితంగా ఆరు ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించింది.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 8 కుంకీ ఏనుగులు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానికంగా వ్యతిరేకత రావడంతో ఆరు ఏనుగులు మాత్రమే ఇచ్చేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించిందిదుబరే (కొడగు శిబిరం) నుంచి మాస్తి, దేవ, రంజన్, సక్రైబైల్ (షిమోగా క్యాంపు) నుంచి కరుణా, కృష్ణ, అభిమన్యు కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక అంగీకరించింది. కర్ణాటక దసరా మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవం కోసం వినియోగించే ఏ కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వడంలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.కర్ణాటక అటవీ, పర్యావరణ మంత్రి ఈశ్వర బి ఖండ్రే ఈ విషయంపై ప్రకటన జారీ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యత, సంబంధాలు పెంచుకోవడంతో పాటు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ప్రజల రక్షణలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.గత ఆగస్టులో బెంగళూరులో జరిగిన ఏనుగులు-మానవ సంఘర్షణ అంతర్జాతీయ సదస్సులో కర్ణాటక-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అలాగే కేరళ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఏనుగులు ఆయా రాష్ట్రాలకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారుగత ఏడాది ఆగస్టు 8న పవన్ కల్యాణ్ బెంగళూరులో పర్యటించారు. ఏపీలోని పలు జిల్లాల్లో ఏనుగుల బెడదను తగ్గించడానికి కుంకీ ఏనుగులను అందించాలని, అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 27న కర్ణాటక బృందం ఏపీలోని విజయవాడలో పర్యటించి ఒప్పందం చేసుకున్నారు. మే 21న ఆరు కుంకీ ఏనుగులను అందించాలని నిర్ణయించుకున్నారు.

## సంపాదకీయం

# హద్దులు మీరిన సోదరప్రేమ

ఓవైపు మిత్రదేశం, మరో వైపు సోదరదేశం. ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలనే మీమాంస ఎదురైతేసాధారణంగా సోదర దేశానికే ఓటు వేయడం కద్దు. ప్రస్తుతం టర్కీ చేస్తున్నదదే. 'పాకిస్తాన్ నా రెండో ఇల్లు, పాక్ ప్రజలు నా సోదరులు' అంటూ సందర్భం వచ్చిన ప్రతిసారీ తన ప్రేమాభిమానాలను చాటుకునే ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ భారత్ తో నెలకొన్న ప్రస్తుత సంక్షోభ సమయంలో పాకిస్తాన్ వైపే నిలబడటంలో ఆశ్చర్యమేముంది? ఆయన మాటల్లో చెప్పాలంటే భారత్ తమకు మిత్రదేశమైతే, పాకిస్తాన్ సోదరదేశం. భారత్-పాక్ సంక్షోభంలో పశ్చిమాసియాలో ఏ దేశమూ పాకిస్తాన్ వైపు కన్నెత్తి చూడకపోగా, ఒక్క టర్కీ మాత్రమే ఆ దేశంతో అంటకాగడానికి కారణాలు అనేకం. ఇందులో ప్రధానమైనవి దౌత్య, వాణిజ్య సంబంధాలు. భారత్, టర్కీల మధ్య దౌత్య సంబంధాలు 1948లోనే మొదలైనా, ఇన్నేళ్లలో ఇరు దేశాల మధ్య సాన్నిహిత్యం పెరగకపోగా వాణిజ్య బంధం కూడా అంతంతమాత్రంగానే ఉంది. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో టర్కీ అమెరికా పంచన చేరగా, భారత్ మాత్రం అలీన విధానాన్నే నమ్ముకుంది. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ టర్కీలో పర్యటించాక, ఇరు దేశాల మధ్య సంబంధాలు కాస్త బలోపేతమైనా, సాన్నిహిత్యం మాత్రం పెరగలేదు. ఎనిమిదేళ్ల క్రితం టర్కీ అధ్యక్షుడు ఎర్డొగాన్ భారత్ లో పర్యటించిన దరిమిలా, 2019లో ప్రధాని మోడీ టర్కీ పర్యటనకు సిద్ధమయ్యారు. కానీ, ఐక్యరాజ్య సమితిలో ఎర్డోగాన్ ప్రసంగం భారత్ కు వ్యతిరేకంగా ఉండటంతో మోడీ తన ఆలోచనను విరమించుకున్నారు. రెండేళ్ల క్రితం భారీ భూకంపం టర్కీని కుదిపివేసిన సమయంలో భారత్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి 'ఆపరేషన్ దోస్త్' పేరిట ఆ దేశంలో సహాయ, పునరావాస కార్యక్రమాలకు చేయూతనిచ్చింది.ఇందుకు భారత్ లో అప్పటి టర్కీ రాయబారి హర్షం వ్యక్తం చేస్తూ ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలను ఈ ఆపరేషన్ ప్రతిబింబించిందని, స్నేహితులు ఒకరికొకరు సాయం చేసుకోవడం రివాజేనని వ్యాఖ్యానించారు. కానీ రెండింటిలో ఒకదానిని ఎంచుకోవలసి వస్తే మాత్రం టర్కీ ఓటు పాకిస్తాన్ కే. ఎందుకంటే, ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య బంధాలు ఏళ్లతరబడి పెనవేసుకుపోయాయి. ముఖ్యంగా టర్కీనుంచి పాకిస్తాన్ భారీయెత్తున ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఐదేళ్ల క్రితం 1.5 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోలుకు పాక్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే ఏడాది మరో 30 యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా ఒప్పందం ఖరారైనా, అమెరికా జోక్యంతో నిలిచిపోయింది. ఇక గతంలో పాకిస్తాన్ కుటర్కీ ఫాల్కన్ జెట్ విమానాలు, క్రూయిజ్ క్షిపణులను విక్రయించడంతోపాటు అగస్టా 90 జలాంతర్గాముల ఆధునీకరణలో చేయూత అందిస్తోంది. మరోవైపు ఈ రెండు దేశాలూ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ లో సభ్య దేశాలు కావడంతో మతపరంగానూ రెండింటిమధ్య విడదీయరాని బంధం పెనవేసుకుంది. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ సహజంగా భారత్ వ్యతిరేకి. అంతర్జాతీయ వేదికలపై ఆయన కశ్మీర్ విషయంలో దాయాది దేశాన్ని వెనకేసుకు రావడం తెలిసిన విషయమే. తాజా సంక్షోభంలో ఆయన పహల్గాం సంఘటనను ఖండించకపోగా, పాక్ వాదనకే వత్తాసు పలికారు. పాక్ పై భారత్ దాడి చేస్తుందని గ్రహించిన వెంటనే తమ యుద్ధ నౌకను కరాచీ పోర్టుకు పంపడంతోపాటు ఆయుధ సామగ్రిని విమానంలో పాక్ కు చేరవేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టర్కీ పంపిన డ్రోన్లనే పాకిస్తాన్ ప్రయోగించినట్లు భారత సైన్యం ధ్రువీకరించింది కూడా. యుద్ధ సమయంలో సోదరదేశానికి అండగా నిలబడటంలో తప్పు లేదు గానీ, ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తున్న పాకిస్తాన్ వంటి దేశాన్ని వెనకేసుకురావడం ముమ్మాటికీ సహించరాని విషయం. ఇందుకు ప్రతిగా భారత్ ఆ దేశంతో వాణిజ్య బంధాన్ని తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించడం ఎంతైనా సముచితం. ప్రభుత్వానికి మద్దతుగా వ్యాపార, వాణిజ్య, విమానయాన సంస్థలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి, 'బ్యాన్ టర్కీ' పేరిట ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువుల విక్రయానికి నిరాకరించడం విశేషం. పర్యాటకం ప్రధాన వనరైన టర్కీకి భారత పర్యాటకుల ద్వారా అధికాదాయం సమకూరుతోంది. గత ఏడాది టర్కీకి వెళ్లిన భారత పర్యాటకుల సంఖ్య మూడు లక్షల పైచిలుకే. ఉగ్రవాదానికి ఊతమిచ్చే ఏ దేశానికైనా దీటుగా జవాబివ్వాలన్న భారత నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. ఇలాంటి సమయంలో టర్కీకి ప్రత్యామ్నాయంగా మధ్యధరా సముద్ర ప్రాంతంలో గ్రీస్, సైప్రస్ దేశాలతో దౌత్య, వాణిజ్య బంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా భారత్ ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

# బహుప్రయోజితాలు.. తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తాడు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్థమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్ధతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల




నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయం లో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవుతున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# తాత్విక కవిత్వానికి మార్గదర్శి

తెలుగు సాహిత్యంలో తాత్విక భావనలకు, మానవీయ విలువలకు ఒక మౌలిక రూపాన్ని ఇచ్చిన మహాకవి అబ్బూరి రామకృష్ణారావు (మే 20, 1896 – ఏప్రిల్ 30, 1979). కవిగా, పండితుడిగా, విమర్శకుడిగా, నాటక కర్తగా, గ్రంథాలయ శాస్త్రవేత్తగా, ఆచార్యుడిగా ఎన్నో రంగాల్లో ఆయన రచనా సామర్థ్యం వెలిసింది. ఆధునిక ఆంధ్ర సాహిత్య నిర్మాణానికి ఆయన పునాది వేశారు. గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావులతో కలసి అబ్బూరిని ఆధునిక తెలుగు కవిత్వ త్రయంగా పరిగణిస్తారు. సంప్రదాయ భావనల్ని ఆధునిక విశ్లేషణతో కలిపి, తాత్విక అంశాలను కవిత్వంలో కలపడం ఆయన ప్రత్యేకత. అబ్బూరి రామకృష్ణారావు గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని అనంతవరం గ్రామంలో 1896 మే 20న జన్మించారు. ఆయన తండ్రి లక్ష్మీనరసింహ శాస్త్రి ఒక సంస్కృత పండితుడు. చిన్నతనం లోనే తిరుపతి వెంకట కవులతో పరిచయం ఏర్పడింది. మైసూరు సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం చేసి, అక్కడ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మతో స్నేహితుడయ్యారు. తెలుగు, సంస్కృత భాషలలో పటిమతో పాటు ఇంగ్లీషు మీద కూడా మంచి పట్టు సంపాదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు భాషాధ్యాపకుడిగా, అనంతరం లైబ్రేరియన్‌గా, విద్యా సంస్కర్తగా సేవలందించారు. ఆయన నాటక రంగంలో కూడా విశేషంగా పాల్గొన్నారు. నాటక రచయితగానే కాకుండా, నటుడిగా, ప్రయోక్తగా కూడా ఆయన సారథ్యం వహించారు. అభ్యుదయ రాజకీయ ఆలోచనలకు అబ్బూరి దగ్గరగా ఉన్నారు. మానవతా వాదాన్ని ఆయన రచనల్లో స్థిరంగా నిలిపారు. భారతీయ మానవతా భావనలకే కాక, మైఖేల్ బకునిన్, ఎం.ఎన్.రాయ్ వంటి అభ్యుదయ వాదుల ఆలోచనలూ ఆయన రచనల మీద ప్రభావం చూపాయి. ఎం.ఎన్.రాయ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలుండడం వల్ల ఆయన రచనల్లో సామాజిక విశ్లేషణ గాఢంగా కనిపిస్తుంది. తెలుగు కవిత్వానికి అబ్బూరి రామకృష్ణారావు చేసిన సేవ విశిష్టమైనది. తాత్వికతతో కూడిన భావ కవిత్వాన్ని ఆయన ప్రచురించారు. నన్నయ నాటి అక్కరలలోని కవిత్వ పద్ధతులకు కొత్త దారి చూపుతూ, నూతన ఛందస్సులు, భిన్న



శైలులను ఆవిష్కరించారు. ఆయన పదాల లోతు, సంస్కృత శైలి గాంభీర్యంతో కూడిన కవిత్వం తెలుగు పాఠకులపై లోతైన ప్రభావాన్ని చూపింది. "జీవిత ధ్యానం", "మార్గదర్శి", "దీపిక" వంటి కవితా సంపుటులు తాత్విక భావ జాలానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలిచాయి. భావ వ్యక్తీకరణలో ఆయన ప్రఖ్యాతి పొందిన "ఊహా గానము – పూర్వప్రేమ" పద్య గీతాలు, "మల్లికాంబ" వంటి ఖండ కావ్యాలు, "నదీ సుందరి" వంటి నాటకాలు, "మంగళ సూత్రం" వంటి కథా రచనలు తెలుగు సాహిత్యంలో విలక్షణ స్థానాన్ని సంపాదించు కున్నాయి. "సూర్యరాజు చెప్పిన కథలు", "కల్పనా కథలు", "ఎర్రగన్నేరు", "మేఘా లేఖ్యములు" వంటి రచనలు అబ్బూరి భావ పరిపక్వతను నిబద్దతతో కలిపిన మిశ్రమంగా నిలుస్తాయి. విమర్శనా రచనలలో ఆయన ప్రవేశం సాహిత్య విశ్లేషణకు కొత్త లోతు అందించింది. కవిత్వాన్ని కేవలం హృదయ స్పందనగా కాక, తాత్వికమైన, మానవీయమైన స్పందనగా అర్థం చేసుకోవడంలో ఆయన విమర్శన శైలికి ప్రత్యేకత ఉంది. అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణంలో, వారి మానిఫెస్టో రూపకల్పనలో అబ్బూరి కీలకంగా వ్యవహరించారు. శ్రీశ్రీ వంటి ఎందరో కవులు అబ్బూరి ప్రభావాన్ని గురువుగా పేర్కొన్నారు. సాహిత్య సంస్థల కార్యకలాపాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్ర సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, తెలుగు సాహిత్య పరిషత్తు నాయకులుగా సేవలందించారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా ఆయన మేధో సంపద విద్యార్థులకు ప్రసాదించారు. తాత్వికత, విమర్శ, నాటక, కవితా రంగాలలో అందించిన బహుముఖ సేవల వల్ల ఆయన తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1979 ఏప్రిల్ 30న అబ్బూరి రామకృష్ణారావు కన్నుమూశారు. కానీ ఆయన రచనల కాంతి ఇంకా తెలుగు భావజాలాన్ని అలంకరిస్తూనే ఉంది. భావ ప్రకాశనకు గంభీరతను జోడించిన వారి రచనలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. అబ్బూరి రామకృష్ణారావు వ్యక్తిత్వం, రచనా వైవిధ్యం, తాత్విక దృక్పథం తెలుగు సాహిత్యానికి అపూర్వమైన కానుక. ఆయన వారసత్వం భావ ప్రపంచానికి మాత్రమే కాదుసామాజికంగా కూడా దారి నిర్దేశకంగా నిలిచినదే.

## కొత్తూరుగ్రామంలోకామ్రేడ్.పుచ్చలపల్లిసుందర40వవర్థంతి సందర్భంగా

# పార్టీశాఖఆధ్వర్యంలో జోహార్లు.

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర**



అర్పిస్తూసి.పి.ఐ.ఎం.పార్టీ.మండలకార్యదర్శివ ద్దిల.రమణఎగరవేశారుఈకార్యక్రమాన్నీఉద్దేశించి మద్దిల రమణమాట్లాడుతూకామ్రేడ్.సుందరయ్యగారు నెల్లూరు.జిల్లాఅలగానిపాడులోఓభూస్వామ్యకుటుంబంలో1913మే1జన్మించినసుందరయ్యది బాల్యం నుంచే పోరాట శైలి. తన కండ్ల ముందు ఏ అన్యాయం జరిగినా సహించేవాడు కాదు. కొన్ని కులాలవాళ్లనుతక్కువగాచూడటం, చులకనగా మాట్లాడం ఆయనకునచ్చేదికాదుఅంటరానితనంసామాజికఅసమానతలుసరికాదనిచెప్పేవాడు. దళితులను ఇంట్లోకి ఎందుకు రానివ్వరనిఅమ్మతోతగాదాపడేవాడువ్యవసాయకార్మికులకురావాల్సిన కూలి విషయంలో మోసంఉందని గొడవపడేవాడు.దళితులపేర్లచివర 'వాడు'అనిఎవరైనాఅంటేవాగ్వాదానికి దిగేవాడు. సొంత గ్రామంలో భూస్వామ్యవిధానానికివ్యతిరేకంగాతిరగబడ్డాడు.భూమిలేనిపేదలకు భూమినిపంచాలని,కూలీరేట్లుపెంచాలని పట్టుబట్టాడు. రేట్లు పెంచితే తర్వాత భూమిని పంచాలని వారు డిమాండ్‌చేస్తారనేవాదనభూస్వాముల నుంచి వచ్చిందికానీ ఆయన కూలిపెంపుపోరాటంచేసిఆ తర్వాత భూపంపిణీకోసంకూడాతిరుగుబాటు చేశాడు. సమానత్వం కోసం జరిగిన ఈ పోరాటంలో ఆయన దళితులతోనూవెనుకబడినకులాలతోకలిసినిలబడ్డాడుఅప్పుడే.కులానికి చిహ్నమైన తన పేరులో నుంచి సుందరరామి'రెడ్డి'ని తొలగించుని సుందరయ్యగామారాడు.జాతియోద్యమంపిలుపుతోసైమన్‌కమిషనన్కువ్యతిరేకంగాతరగతులనువెళ్లకుండాబహిష్కరించాలనివిద్యార్థులనుకోరాడుఅప్పటికిఆయ నవయసుపదమూడేండ్లుకాలక్రమేణాసుందరయ్యను కమ్యూనిస్టు ప్రణాళిక ఎంతగానోప్రభావితంచేసింది.దాన్ని చదివాకకమ్యూనిజమేసరైనరాజకీయదృక్పథవనినిర్ణయించుకున్నాడు.దీనికిలోతైనఅవగాహనఅవసరమని గ్రహించిమార్క్సిజం-లెనినిజం అధ్యయనంపైదృష్టిపెట్టాడుసుందరయ్యను కమ్యూనిస్టుగాతీర్చిదిద్దింది అమీర్ హైదర్‌ఖాన్. అప్పటి నుండి అంచలంచెలుగామహాకమ్యూనిస్టు నేతగాఎదిగాడు.స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నాడు. దేశ పరిస్థితులను అవగాహనచేసుకునేందుకుచరిత్రనుఅర్థశాస్త్రాన్నిఅధ్యయనంచేశాడు అంతేకాదుసాహిత్యాన్నిపోరాటాల చరిత్రను చదివాడు. కమ్యూనిస్టు ఉద్యమంలోకిదూకాడువీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్యనాయకత్వంవహించాడురజాకార్ల అమానుషంభూస్వాములఆకృత్యాలు,దేశ్‌ముఖ్‌లవేధింపులతో విసిగిపోయిన పల్లె ప్రజలు కమ్యూనిస్టులతోకలిసికదంతొక్కడంలోసుందరయ్యదికీలకపాత్రఅప్పటిదాకాఫ్యూడల్‌నిజాంపైదరాబాద్‌సంస్థానాన్నిభారత్‌యూనియన్‌లోవిలీనంచేయడానికిమొండికేసిన నిజాం చివరికి కమ్యూనిస్టులు బలపడటంభారతమిలిటరీజోక్యంతోతలొగ్గక తప్పలేదు హైదరాబాద్ సంస్థానాన్నిఇండియన్‌యూనియన్‌లోవిలీనం చేసినతర్వాతకమ్యూనిస్టులుతెలంగాణలోపదిలక్షలఎకరాలుపేదలకుపంపిణీచేశారుతెలంగాణ సాయుధరైతాంగపోరాటంతర్వాతకమ్యూనిస్టులుబలపడ్డారుఅప్పటికీ తెలంగాణకమిటీకిసుందరయ్యే నాయకత్వం వహిస్తున్నారు. 1955 ఎన్నికల్లో కమ్యూనిస్టులకు మంచి ఫలితాలు వచ్చాయి. సుందరయ్య ప్రజాప్రతినిధిగాఎన్నికై.పార్లమెంట్‌లోనూ,శాసనసభలోనూప్రజాసమస్యలపైతనదైనశైలిలో.సఎందించేవారుపార్లమెంట్‌కుకూడాఆయనసైకిల్‌పైనేవెళ్లేవారుక్యారేజికిపైళ్లనుకట్టుకునిసైకిల్‌నుస్టాండ్‌లోపెట్టిఅక్కడినుంచిఫైళ్లసంకలోపెట్టుకునిపార్లమెంట్ సమావేశమందిరానికినడుచుకుంటూవెళ్లేవారు ప్రతిరోజూసరైనసమయానికి చేరుకునేవారు రావడానికి ముందేదినపత్రికల్నిచదివేవారుఆరోజుపార్లమెంట్‌వ్యవహారాలకుసంబంధించిన అన్ని పేపర్లను క్షుణ్ణంగా పరిశీలించిసిద్ధంచేసుకునివచ్చేవారుఆయనప్రసంగాలనుప్రతిపక్షసభ్యులుకూడాచాలాశ్రద్ధగా వినేవారు శాసనసభ్యుడిగాఉన్నప్పుడు కూడా ముఖ్యమంత్రిఇంటికిసైకిల్‌పైనేవెళ్లేవారుసైకిల్‌పైనేతిరుగుతూపనులన్నింటినీ సకాలంలో పూర్తిచేయడం అందరినీఆశ్చర్యపరిచేదిపార్లమెంట్, అసెంబ్లీలో ఇరవైయేండ్ల పాటు ప్రజావాణినివినిపించారుపార్లమెంటరీకార్యక్రమాల్లోభారతవిప్లవోద్యమపాత్ర,పరిమితులగురించిఆయనకు స్పష్టమైన అవగాహనఉండేది. బాధ్యతయుతమైన విమర్శ ఎలా ఉండాలో,ప్రత్యామ్నాయసూచనలు ఎలా చేయాలో, పార్లమెంట్‌బయట జరుగుతున్నప్రజాపోరాటాలను.ఎలాప్రతిధ్వనింపచేయాలోసుందరయ్యఆచరణలోచూపారు. కమ్యూనిస్టుపార్లమెంట్‌సభ్యుడుఎలాఉండాలన దానికి ఒక చక్కనిఉదాహరణ సుందరయ్య కమ్యూనిస్టు పార్టీలో అతివాదులు మితవాదులచీలికల తర్వాత తను నమ్మిన సిద్ధాంతంతో 1964లో ఏర్పడిన సీపీఐ(ఎం)లోనే తుదిశ్వాసవరకుకొనసాగారు పార్టీ అఖిలభారత తొలి ప్రధాన కార్యదర్శిగాసుదీర్ఘకాలంనాయకత్వం అందించారు. భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చినా ఎంతో కార్యదీక్షతో కార్యకర్తలతోమమేకమై పేదలకోసంపనిచేసిననేతగాగుర్తింపు పొందారు. ఆయన జీవితంలో ఎన్నోఒడిదుడుకులుఎదుర్కొన్నారు.కులరహిత సమాజం,భూస్వామ్య దోపిడీ పీడనలు, పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన చేసినఅలు పెరగని పోరాటం, చూపినతెగువఆయన్నుచరత్రిలోచిరస్థాయిగా నిలిపాయి. జీవితమంతా కచ్చితమైన క్రమశిక్షణ,కమ్యూనిస్టు విలువలను పాటించిననాయకుడు. ఆసాధారణమైన త్యాగాలు చేసిన అత్యున్నత నేత. 1985 మే19న అనారోగ్యంతో కన్నుమూశారు. అని అన్నారు ఈకార్యక్రమంలో చెలికానీ. ముత్యాలు.జి.సత్యనారాయణ పి.భాస్కర్.జి.నాయుడు. కే.అప్పడమ్మ.కే.లక్ష్మీతదితరులు పాల్గొన్నారు

# పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం




**బేతంచెర్ల: మే19(ప్రజా జ్యోతి)** నేటి తరం యువకులకు, రాజకీయ నేతలకు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, సాధిక్ హుస్సేన్, వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు, మధు శేఖర్ లు అన్నారు. సోమవారం ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలో మరియు బేతంచెర్ల పట్టణంలో సిఐటియు కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి జరుపుకున్నారు.పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య పేదల కోసం తన జీవితంలోని చివరి క్షణాల వరకు పోరాడిన వ్యక్తి అని, దేశంలో మార్క్సిజం, లేనినిజమే పేద ప్రజలకు న్యాయం చేస్తుందని బలంగా నమ్మి కమ్యూనిస్టు పార్టీలో చేరి పోరాటం సాధించారని వారన్నారు. భూస్వాములకు ఎదురోడి దున్నేవాడిదే భూమి అని నినాదించి వేల ఎకరాలను పేదలకు పంచిన మహోన్నతుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారిని వారన్నారు. నెల్లూరు జిల్లా నుంచి సిపిఎం పార్టీ తరపున పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికై, జిల్లా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారన్నారు.13 సంవత్సరాల వయసులోనే గాంధీజీ పిలుపుతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని సుందరయ్య జైలు జీవితం అనుభవించారని, తన ఆస్తి మొత్తం పేద ప్రజలకు పంచిన మహానీయుడని వారు అన్నారు. పార్లమెంట్ లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఉండి సైకిల్ పై వెళ్లేవారని, ఆయన ప్రసంగాలు, ఆచరణ నేటి తరానికి స్ఫూర్తిగా ఉన్నాయని వారు కొనియాడారు. సుందరయ్య గారు చూపిన బాటలో నేటి యువత నడవాలని, ప్రజల ఉద్యమాల లోకి వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని, అదే ఆయనకు అర్పించే నివాళులు అవుతుందని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఖాజా భాష, ఆటో వర్కర్స్ నాయకులు మద్దిలేటి, తిరుమలేష్, మహిళలు గూల్జర్ భీ, రామలక్ష్మి, నాగేంద్రమ్మ, మల్లి, సిఐటియు పట్టణ నాయకులు సంజీవ నాయుడు, రహమతుల్లా, ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి

# డాక్టర్ శ్రీనివాస్ బాబుపై పలుమార్లు అర్జీలు దాఖలు

**అనంతపురం బ్యూరో మే 19 ప్రజా జ్యోతి న్యూస్:** పెద్దవడుగూరు మండలం పరిధిలో ఉన్న ప్రజలకు ఏవైనా అత్యవసర వైద్య సేవలు అందించాల్సి వస్తే డాక్టర్స్ కే శ్రీనివాస్ బాబు గుత్తి నుండి పెద్దవడుగూరుకు వచ్చి వైద్యం అందించాల్సి ఉంటుంది ఇలాంటి సమయంలో ఆయన రాలేని పక్షంలో హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి స్టాఫ్ నర్సులతో ఫోన్ కాల్ ద్వారా వైద్యాన్ని తెలుపపరిచి వారి చేతుల మీదే రోగులకు వైద్యాన్ని అందిస్తామని ఆయన మాటల్లోనే తెలియజేశారు. అంతేకాకుండా ఎవరైనా డాక్టర్ శ్రీనివాస్ బాబును ప్రశ్నిస్తే వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తూ నన్నెవరూ ఏం చేయలేరంటే చెప్పుకొస్తూ సామాన్య ప్రజలతో ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాక్టర్ కే శ్రీనివాస్ బాబు పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్గా విధులు నిర్వహిస్తూ గుత్తి పట్టణంలో నివాసం ఉంటున్నారు అంతేకాకుండా గుత్తి పట్టణంలో సపరేట్గా ఆయన పేరు మీద ప్రైవేట్ క్లినిక్ నడుపుతు సొమ్ము చేసుకుంటున్న విషయం మేరకు ఎన్నో సార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారుల నుంచి మాత్రమ్ ఎటువంటి స్పందన లేదంటూ డాక్టర్ శ్రీనివాస్ బాబు మాత్రం యధావిధిగా తన పని తాను చేసుకుంటూ పోతున్నాడని సామాన్య ప్రజలకు వైద్యం అందించాల్సిన డాక్టర్ స్వలాభాలకు పాల్పడుతూ ఎక్కువ సమయాన్ని ప్రైవేట్ క్లినిక్ నందు గడుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడే తప్ప ప్రభుత్వ డాక్టర్ అయ్యుండి కూడా ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో వైద్య సేవలు అందంచాల్సిన డాక్టర్ ఈ విధంగా ప్రైవేట్ క్లినిక్ కి పరిమితమవడం ఎంతవరకు సమంజసం అని సామాన్య ప్రజలు పాపోతున్నారు ఇది ఇలా ఉండగా డాక్టర్ శ్రీనివాస్ బాబు పనితీరుపై పలుమార్లు కలెక్టర్ కార్యాలయం నందు అర్జీలు సమర్పించిన విచారణ కొరకు వచ్చినటువంటి ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా విచారణ జరుపుతున్నారని డాక్టర్ కే శ్రీనివాస్ బాబుపై ఎటువంటి చర్యలు తీసుకున్న ఆనవాళ్లు ఎక్కడా కూడా కనిపించడం లేదని పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.



అర్జీ
ప్రజా సమస్యల పరిష్కార వేదిక
కలెక్టరు వారి కార్యాలయము, అనంతపురము జిల్లా

తేది: 19-5-2025

అర్జీదారుడి పేరు/సంస్థ పేరు: [illegible]
అర్జీదారుడి యొక్క ఆధార్ నెం.: 367146658166
అర్జీదారుడి/సంస్థ యొక్క ఫోన్ నెం: 9381085306
అర్జీదారుడి/సంస్థ యొక్క చిరునామా: [illegible]
అర్జీదారుడి/సంస్థ యొక్క సమస్య: [illegible]
సంబంధిత శాఖ వివరములు: [illegible]

సమోదు చేయు అధికారి సంతకము & తేది:
అర్జీదారుడి యొక్క సంతకము

## ఆదరం గ్రామంలో

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎంపీ నిధులతో పూర్తయిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం

ప్రారంభించిన ఎంపీ గురుమూర్తి, సమన్వయ కర్త రాజేష్



**మే 19,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** తిరుపతి పార్లమెంటు పరిధిలోని సత్యవేడు నియోజకవర్గం, కె.వి.బి.పురం మండలం ఆధరం గ్రామంలో ఎంపీ నిధులతో రూ.11.64 లక్షల వ్యయంతో నిర్మితమైన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. గ్రామ మహిళా సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించగా, ఎంపీ గురుమూర్తి స్విచ్ నొక్కి వాటర్ ప్లాంట్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్తులు విన్నవించిన త్రాగునీటి సమస్యను ఎంపీ గురుమూర్తి నిధులు కేటాయించి పరిష్కరించారని పేర్కొన్నారు. దీర్ఘాకాలంగా తాము ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎంపీ గురుమూర్తికి గ్రామస్థులు కృత్ఞతలు తెలిపారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, మంచి మెజారిటీ అందించిన సత్యవేడు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ప్లాంటు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. అలాగే మరో సమస్య అయిన కాళంగి రిజర్వాయిర్ గేట్ల మరమ్మత్తు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను స్థానిక నాయకుల ద్వారా లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్అ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అక్రమ కేసుల విషయంలో పార్టీ లీగల్ సెల్ ద్వారా సహాయం అందిస్తామని కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అధికారుల పనితీరు పారదర్శకంగా ఉండాలని, లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

## సుందరయ్య చిత్రపటానికి పూలమాలతో

## నివాళి అర్పించిన నాయకులు

(సిపిఎం) వ్యవసాయ సంఘ మండల కార్యదర్శి రంగరాజు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం వ్యవసాయ సంఘ మండల కార్యదర్శి రంగరాజు పేర్కొన్నారు సోమవారం తుగ్గలి లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి కార్యక్రమం వ్యవసాయ సంఘ మండల కార్యదర్శి రంగరాజు, అధ్యక్షతన జరిగింది పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా (సిపిఎం) వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి రంగరాజు మాట్లాడారు.దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ ని స్థాపించి బలమైన శక్తిగా నిర్మించడంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు. తనకున్న యావదాస్తిని పార్టీకి పంచిన మహనీయుడనీ తెలిపారు అంటరానితనానికి వ్యతిరేకంగా కుటుంబంతోనే పోరాటం చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కూలీలను సమీకరించి పోరాటాలు నిర్వహించారన్నారు.ఉత్తమ పార్లమెంటు సభ్యుడుగా ప్రతిపక్ష నాయకుడిగా దేశ ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన జీవితం త్యాగంతో కూడుకున్నటువంటిదనీ, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని పార్టీ అభివృద్ధి కి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం ప్రజలు ఉప్పర నరేష్, గాజుల నాగరాజు, వీరేష్, శ్రీనివాసులు, దేవేంద్ర, శ్రీనివాసులు, వీరేశ్, బోజప్ప, హమాలీలు వున్నారు.

## ఆరోగ్య హాస్పిటల్ నుండి గణపతి సెంటర్ వరకు

## జరిగిన తిరంగ యాత్ర

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ యాంకర్ వాయిస్ మే 19** కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం టౌన్ లో ఆరోగ్య హాస్పిటల్ నుండి గణపతి సెంటర్ వరకు జరిగిన తిరంగ యాత్ర లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన తిరంగ యాత్రలో పాల్గొని ఆపరేషన్ సింధూర్ తో భారత సైన్యం సత్తా పాకిస్తాన్ కి అర్థమైంది మాజీ సైనికులు కు సన్మానం, వందేమాతరం, భారత్ మాతాకీ జై, అంటూ నినాదాలు కూటమి నేతలతో కలిసి సాగించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చీర్రి బాలరాజు , నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, మొగపర్తి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ శ్రామికులకు

## మజ్జిగ పంపిణీ చేసిన కూటమి నాయకులు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం )మే 16.** పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా పోడూరు మండలం వేడంగి పాలెంలో సోమవారం స్థానిక టీడీపీ నాయకులు జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగను పంపిణీ చేశారు.. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దూబా వెంకటేశ్వరరావు ఎంపీటీసీ దూసనపూడి దొరబాబు టీడీపీ నాయకులు లంకలపల్లి గంటయ్య కుక్కల మునీంద్రరావు పూతినీడి రంగారావు జక్కంపూడి జయరాం ఇలపకుర్తి బుజ్జి లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ జనసేన బిజెపి నాయకులు పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైస్సార్ కాలనీలో దారి సమస్య పరిశీలించిన తాహసీల్దార్

## అధికారులకు ఉత్తర్వులు పంపించి, 15రోజుల్లో దారి సమస్య ను పరిష్కరిస్తాం
## కాలనీ వాసులకు హామీ ఇచ్చిన తాహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్





**పోడూరు, మే 19,ప్రజాజ్యోతి న్యూస్.** వైయస్సార్ కాలనీలో వెంటనే దారి ఏర్పాటు సమస్యను పరిష్కరించాలని గత మూడు నెలలుక్రితం జరిగిన ప్రజా చైతన్య సైకల్ యాత్రలో భాగంగా సిపిఎం బృందం పోరాడుతున్న విషయం తెలిసిందే, అయితే పోడూరు మండల తాహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం చంద్రరాజు చెరువుకి ఆనుకొని ఉన్న వైయస్సార్ కాలనీ కి దారి ఏర్పాటు సమస్యను ఆయన, రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు.కాలనీ భూమి ఎంత విస్తీరణ, దారి యొక్క నిర్మాణం, రైతులు వివరాలు తదితర విషయాలు ఆర్ ఐ రాంబాబు ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే పి డి కి చరవాణి ద్వారా మాటాడారు. ఆయన స్పందించి, దారి ఏర్పాటుకు అన్ని సక్రమంగా చూడాలని తెలిపారు. రైతులకు రూ. 20 లక్షలు ఇవ్వాలని, త్వరలోనీ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈసందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ 15 రోజుల్లో దారిసమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బూరాబత్తుల వెంకట్రావు మాట్లాతూ దారితోపాటు కాలనీలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు మాట్లాడుతూ త్వరలోనే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, విఆర్ఓ, రెవిన్యూ సిబ్బంది,కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి





ఘనంగా పుచలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి.

**పోడూరు /ఆచంట.మే 19,ప్రజాజ్యోతి న్యూస్.** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, తలుపురీరి బుల్లబ్బాయి లు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులు పారుపల్లి ఏసురత్నం సహాయ సహకారంతో డాక్టర్ శివరంజని, డాక్టర్ జితేంద్ర, డాక్టర్ యశ్వంత్ చేతుల మీదగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, పేషెంట్లకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పనిచేయాలని అన్నారు. ఆచంట, కొడమంచిలి, వల్లూరు, ఆచంట వేమవరం గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, బండి రంగారావు, చదలవాడ చంటిబాబు , ఇందుకూరి సూర్యనారాయణ రాజు జోగి సత్యనారాయణ, , బొర్రా ధర్మారావు, రొక్కాల దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయం కొట్లాదిమందికి స్ఫూర్తి.సిపిఎం

**పోడూరు /పెనుగొండ,మే19,ప్రజాజ్యోతి న్యూస్ :** భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకులు మరియు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సుందరయ్య. సమాజంలో సమానత్వం, న్యాయం, మరియు అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం చేసిన త్యాగం, ఆయన ఆశయాలు నేడు కొట్లాడిమందికి స్ఫూర్తిగా ఉన్నాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పెనుగొండ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పార్టీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య చిన్నత నం నుండి తన కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయా లను చూసి కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. తన పేరులోనే “రెడ్డి” అనే కుల సూచికను తొలగించుకుని కుల ఆధారిత వివక్షను రూపుమాపడానికి కృషి చేశాడన్నారు. “దున్నే వాడికే భూమి” నినాదంతో “భూస్వామ్య” వ్యవస్థను రద్దు చేసి, భూమిని కూలీలకు మరియు రైతులకు పంచడం లక్ష్యంగా తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకమైన వ్యక్తిగా ఉన్నారన్నారు తన సొంత వంశపారంపర్య ఆస్తిని కూడా నిరుపేదలకు పంచిన నిరాడంబర వ్యక్తిగా సుందరయ్య గుర్తింపు పొందారని తెలిపారు. సుందరయ్య ఆశయాలు



ప్రజల కోసం అంకితమైన జీవితం మరియు రచనలు ఈ తరానికి స్ఫూర్తిగా నిలిపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు నీలాపు ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు, పులిదిండి రామారావు, ఆర్ వెంకటేష్, వరహాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సంక్షేమ నిధి పథకం పేద ప్రజలకు వరం

**పత్తికొండ ఎమ్మెల్యే కేఇ శ్యాంబాబు**

**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం నేలతలమరి గ్రామం నివాసి అయిన తరం గోపాలు బాల సువర్ణమ్మ చాలా కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి రక్తము ప్లేటెట్స్ పడిపోనందున వీరికి మెరుగైన వైద్యం కోసం వీళ్ల పరిస్థితి ని వైకుంఠం జ్యోతి మరియు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి గారు గౌరవ కర్నూల్ కలెక్టర్ గారికీ ఆదేశాలు ఇవ్వడం తో ఈరోజు వారికి 500000/- అక్షరాల ఐదు లక్షలు చెక్కు ను ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు గారు ఆలూరు టీడీపీ మాజీ ఇంచార్జ్ వైకుంఠం ప్రసాద్ గారి సతీమని వైకుంఠం జ్యోతి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా బాధిత కుటుంబం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పరిహారం ఇప్పించిన వైకుంఠం జ్యోతి మరియు కప్పట్రాళ్ల బొజ్జమ్మ కు రుణపడి ఉంటామని తెలిపారు తదనంతరం నెలతలమర్రి ఆంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీలు కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు గారు దేవనకొండ మాజీ జడ్పీటీసీ ఉచ్చిరప్ప గారు మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ ఆస్పరి మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్ నాయకులు జీవన్ కుమార్ , ముత్తుకూరు మల్లికార్జున , నాయకులు రాజశేఖర్ మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వైద్య సిబ్బంది అందుబాటులో లేక రోగులకు తీవ్ర ఇక్కట్లు



**అనంతగిరి.మే.19 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర. శంకర్.** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది అందుబాటులో లేక సోమవారం నాడు అనంతగిరి మండల ప్రభుత్వ ఆసుపత్రి నందు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.దూర ప్రాంతాల నుండి వస్తున్న రోగులకు కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వ ఆసుపత్రి కల్పించకపోవడం దారుణమని, అలాగే సోమవారం నాడు అనంతగిరి మండల కేంద్రం నందు సుదూర ప్రాంతాల నుండి రోగులుకు ఆసుపత్రులకు వస్తుంటారు. వచ్చిన రోగులు వ్యాధిగ్రస్తులకు ఈ తూతూ మంత్రంగా వ్యాధికి సంబంధించిన ఔషధాలు ఇవ్వకుండా చేతులు దులుపుకుంటున్నారు సోమవారం నాడు అనంతగిరి పంచాయతీ, మద్దిగరువు గ్రామానికి చెందిన సుబ్బారావు అనే గిరిజనుడుకు దగ్గు, జ్వరం,తీవ్ర తలనొప్పి,తో ఆసుపత్రికి వస్తే అక్కడున్న సిబ్బంది నిర్లక్ష్య ధోరణి అవలంబించారని ఆవేదన వ్యక్తం చేశాడు.మద్దిగరువు గ్రామంలో గ్రామస్తుల అందరికీ విష జ్వరాలతో బాధపడుతున్నారని. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు అలాగే రక్త పరీక్షలు కూడా చేయాలని ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఉన్నతాధికారులు ఆస్పత్రుల నందు పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా వైద్య సిబ్బంది తమకు ఇష్టం వచ్చిన సమయాల్లో ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తున్నారని గిరిజనులు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆస్పత్రి నందు సీసీ కెమెరాలు పర్యవేక్షణ చేసి విధులకు డుమ్మా కొడుతున్న సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆస్పత్రికి వచ్చిన రోగులు తెలుపుతున్నారు. రోగులకు మెరుగైన చికిత్స ఇవ్వాలని వైద్యాధికారు నిత్యం అందుబాటులో ఉండాలని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గిరిజనులు, మహిళలు వేడుకుంటున్నారు..

## విద్యార్థులు శీతల పానీయాలకు దూరంగా ఉండాలి



పాలకొల్లు. ప్రజా జ్యోతి. ( కొట్టి రామం) మే 19. విద్యార్థులు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని శీతల పానీయాల వలనఆరోగ్యపరమైన అనర్థాలు కలుగుతాయని జిల్లా జన విజ్ఞాన వేదిక కార్యదర్శి జే రామలక్ష్మణరావు అన్నారు. పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు శీతల పానీయాలు త్రాగటం వలన వచ్చే ఇబ్బందులను వివరించారు. సహజ సిద్ధమైన పండ్ల రసాలు కొబ్బరినీరు వంటివి ఆరోగ్యానికి మంచివని ఆయన వివరించారు. తూర్పుగోదావరి జిల్లా జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు వై. పైడియ్య పలు దేశభక్తి గీతాలను విద్యార్థులచేత చెప్పించి వాటి భావాలను వివరించారు. దేశభక్తి గీతాల వలన విద్యార్థులలో జాతి సమైక్యత సమానత్వం దేశభక్తి భావాలు అలవడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వడదెబ్బ - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీచే ప్రచురించబడిన కరపత్రాలను విద్యార్థులకు అందచేశారు. లైబ్రేరియన్ శ్రీమతి వర్ధనపు శాంతకుమారి, గ్రంథాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో తిరంగ్ ర్యాలీ.




**అనంతగిరి మే. 19 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్ :** భారత దేశం, పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత్ పై చేయి సాధించడంతో ఉగ్రవాద చర్యలకు భారత్ ఎప్పుడు కూడా ఒప్పుకోదని ఉగ్రవాదానికి తరిమికొట్టే దాకా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మండలంలో సోమవారం నాడు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు అమరులైన సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భారతదేశం మొత్తం సైన్యం పక్కే నిలబడుతుందని..మోడీ ప్రభుత్వ హయంలో సైనికులకు ఒక నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని దేశ పౌరులందరూ తమకు తోచిన ఒక రూపాయి నుండి ఎంతైనా ఇవ్వవచ్చని ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు మురళి, బిజెపి పార్టీ నాయకులు శెట్టి రాజు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు ఆచంటలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సమావేశం



**పోడూరు/ ఆచంట,మే19,ప్రజాజ్యోతిన్యూస్** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న ఎన్టీ రామారావు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి అనతి కాలంలోనే అధికారంలోనికి తీసుకువచ్చిన మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆచంట నియోజకవర్గంలో టిడిపి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఆచంటలోని కమ్మ కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశానికి జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు ఆచంట నియోజకవర్గం పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు హాజరవుతారని తెలిపారు పెనుమంట్ర పెనుగొండ పోడూరు ఆచంట మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఇప్పటికే గ్రామ కమిటీ లు మండల కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 60 కుటుంబాలకు సాధికార మిత్రులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ ఆదేశాలను సారం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అధ్యక్షతన విజయనగరం జిల్లా అనుబంధ విభాగాలు సమావేశం..

**విజయనగరం, జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బూత్ లెవల్‌నుంచి సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులుతో విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు.

- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామకం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి.
- అంకితభావం, కష్టపడేతత్వం, కెపాసిటీ ఉండే వ్యక్తులకు నియామకంలో ప్రాధాన్యత.
- వైయస్ఆర్సీపీ అనుబంధ విభాగాలన్నీ పార్టీకి వెన్నెముకలాగా ఉండాలి.
- వైయస్ఆర్సీపీ అనుబంధ విభాగాలన్నీ సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలి.
- ప్రజలకు మాట ఇచ్చి తప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేక పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలి.
- ప్రజలను విస్మరించి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను జనంలోకి తీసుకెళ్ళడంలో అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించాలి.
- పార్టీ అనుబంధ విభాగాలకు కూడా అవసరమైన శిక్షణా తరగతుల నిర్వహణపై సమావేశంలో చర్చ, త్వరలో శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయం.
- ఈ సమావేశానికి వైయస్ఆర్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు హాజరై, పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు.





ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ, మేధావి వర్గం అధ్యక్షులు కె. శ్రీనివాసరావు,ఎంప్లాయ్, పెన్షన్స్ వింగ్ అధ్యక్షులు డోల మన్మథ కుమార్, ప్రచార కమిటీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు జి. సత్యవతి, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు సావు వెంకట మురళి కృష్ణ, రైతు విభాగం అధ్యక్షుడు మంత్రి అప్పల నాయుడు, బూతు కమిటీ విభాగం అధ్యక్షుడు బుర్లె నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.జై హింద్ బాబు,యూత్ వింగ్ అధ్యక్షులు అల్లు అవినాష్ కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అన్వర్ భాషా, క్రిస్టిన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్. మధుసూదన్ రావు, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కె. సాయి కుమార్, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు ఎస్. వైకుంఠం, ఆర్.టి.ఐ వింగ్ అధ్యక్షులు ఏ. సుబ్రమణ్యం, వాలంటీర్స్ వింగ్ అధ్యక్షులు వెమలి ముత్యాలు నాయుడు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బెల్లాన బంగారు నాయుడు, %హా=ఖజ% అధ్యక్షులు ఎస్.గణేష్, %హా=ఖీ% అధ్యక్షులు మరిసర్ల గంగారావు, అంగన్వాడీ వింగ్ అధ్యక్షులు పతివాడ కృష్ణవేణి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు డా.బలివాడ నరేంద్ర కుమార్, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు వై. వాసు నాయుడు, ఐటీ వింగ్ అధ్యక్షులు వేగుచుక్క హేమంత్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు డి. కొండబాబు.

# ఆశయ సాధనలో అలసి అమరుడైన సుందరయ్యకు సిపిఎం అశ్రునివాళి




**బద్వేల్ మే 19 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సభ నాగబాబు అధ్యక్షతన స్థానిక విశ్రాంత ఉద్యోగుల సభా భవనం నందు జరిగింది. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కె.శ్రీను పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా, అలగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించారని, విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ భావాల వైపు ఆకర్షితులయ్యారని, దక్షిణ భారతదేశంలో ఉన్న కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో పార్టీ కార్యకర్తలను తయారు చేయడంలో పార్టీని బలోపేతం చేయుటలో ప్రధాన పాత్ర పోషించారని, దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆలిండియా కార్యదర్శిగా పనిచేశారని, శాసనసభలోనూ పార్లమెంట్లోనూ సిపిఎం పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారని, శాసనసభకు వెళ్ళిన పార్లమెంట్ కి వెళ్ళిన సైకిల్ మీద వెళ్లే వారని, పార్లమెంట్లో గానీ శాసనసభలో గానీ ఏ అంశాన్ని అయినా మాట్లాడాలంటే లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి ప్రజలకు అనుకూలమైన విధానాలు పొందుపరిచే వారని,పార్లమెంట్లో మాట్లాడుతుండగా అప్పుడున్న ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు కూడా సుందరయ్య గారు చెప్పే విషయాలను రాసుకునే వారిని, సభ్యులందరూ కూడా శ్రద్ధగా ఆయన చెప్పే విషయాలను ఆసక్తి ఆలకించే వారని,దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు సహాయక చర్యల్లో పాల్గొన్నారని, అటు రోగాలు ప్రబలి చాలామంది చనిపోతుంటే తన తమ్ముడు రామచంద్రారెడ్డిని డాక్టర్ చేసి నెల్లూరు జిల్లాలో ప్రజా వైద్యశాల నిర్మించి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించారని, దేశంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయటం, రూపాయికి కిలో బియ్యంని అందించారని, ప్రజలు ఆకలి తీర్చారని, పార్టీ కష్టకాలంలోనూ సామాన్య ప్రజలు బాధలు చూసి తనకొచ్చిన యావదాస్తిని పేద ప్రజలకి పంచారని, తెలంగాణలో రజాకార్లకు వ్యతిరేకంగా భూ పోరాటము చేసి నాలుగు లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సుందరయ్య గారికే దక్కుతుందని, రాష్ట్రంలో రైతాంగ, వ్యవసాయ, కార్మిక సమస్యలు తీసుకుని పని చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని, ఆయా సంఘాల్లో నాయకులను తయారు చేశారని వారు తెలిపారు. సుందరయ్య గారికి నిజమైన నివాళి అర్పించడం అంటే సుందరయ్య గారి నడిచిన బాటలో మనందరం కూడా నడవాలని పార్టీ సభ్యులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, షేక్ మస్తాన్ షరీఫ్, సగిలి రాయప్ప,శివ, గంప అనంతమ్మ పసుపుల మోక్షమ్మ, షేక్ కైరూన్ బీ, రూరల్ కార్యదర్శి దాసరి వెంకటేష్, అట్లూరు మండల కన్వీనర్ ఇరగదిండ్ల రమణయ్య, కార్యదర్శులు మూరా ప్రసాద్,షేక్ మస్తాన్ బీ,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన మందాకృష్ణ మాదిగ





**తాళ్లపూడి మండలం, మే19, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మందా కృష్ణ మాదిగ సోమవారం కొవ్వూరులో జవహర్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సత్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధినేతను నమ్ముకుని జాతికి గుర్తింపు తెచ్చి పార్టీకి కృతజ్ఞతతో అంకితభావంతో పనిచేసి అవకాశాలు వచ్చినా రాక పోయినా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న జవహర్ ను ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రత్యేకంగా కమిషన్ ఏర్పడిన ఇన్ని సంవత్సరాల్లో మాదిగలకు కేటాయించడం ఇదే మొదటి సారి అని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబుతో చర్చలు జరిగినప్పుడు మాదిగలకు తగిన గుర్తింపు ఇస్తానన్న మాట నిలబెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున జవహర్ అభిమానులు మందకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం

**ఆర్డీఓ రాణి సుస్మిత.**





**కొవ్వూరు, తాళ్లపూడి మండలం, మే19, ప్రజాజ్యోతిన్యూస్** సోమవారం కొవ్వూరు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీఓ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ మీకోసం– పిజిఆర్ఎస్ ద్వారా సోమవారం పది అర్జీలు వచ్చాయని తెలిపారు. డివిజన్ అధికారు లు మీకోసం పిజిఆర్ఎస్ కార్య క్రమంలో తప్పనిసరిగా హాజ రయ్యి ప్రజల సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వ దం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ పరిరక్షణ జేపసీ కన్వీనర్‌గా 13 వార్డ్ కౌన్సిలర్ ఎన్నిక

**బద్వేల్ మే 19 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా జాతీయ సభ్యులుగా ఉన్నటువంటి షేక్ ఇషాక్ అలీ మౌలానా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా జేఏసీ కడప జిల్లా కన్వీనర్ సయ్యద్ అహ్మద్ బాషా బాబు భాయ్. మరియు మౌలానా జాకీర్ హుస్సేన్ కడప నగర జేఏసీ కన్వీనర్. వారి ఆధ్వర్యంలో ఈరోజు బద్వేల్ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ..ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి రాజ్యాంగాన్ని విఘాతం కలిగించే విధంగా నడుచుకుంటుందని కావున ప్రతి ఒక్కరు రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఐకమత్యం కావాలని పిలుపు ఇచ్చారు.. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన బద్వేల్ జమాయత ఇస్లాం మాస్క్ కమిటీ జనాబ్ అల్లా బకాశ్ మరియు పాస్టర్ల సంఘం అధ్యక్షులు దేగల స్వామీయేల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి .చాంద్ బాషా వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మహమ్మద్ హసన్ ను బద్వేల్ పట్టణ వక్ఫ్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ గా బద్వేల్ శాఖ జేఏసీగా నియమించారు.
ఈ సమావేశంలో కో కన్వీనర్లుగా 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

## మద్ది గరువు గ్రామస్తులకు జంతువులు తాగే నీరే గతి. (వ్యాధుల షోకి అల్లాడుతున్నగిరిజనులు.),,



**అనంతగిరి. మే.19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజనుల జీవనానికి సాగునీరు తాగునీరు వంటి కనీససౌకర్యాలు గ్రామాలలో లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు.అనంతగిరి మండలం అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి. మద్ది గరువు గ్రామములో మంచినీటి సౌకర్యం లేకపోవడం వలన గ్రామానికి సమీపానగల జంతువులు తాగే కలుషితమైన నీరునే అన్ని అవసరాలకు ఉపయోగించుకుంటూ బ్రతుకుతున్నామని. మద్దిగరువు గ్రామస్తుడు మజ్జి సుబ్బారావు సోమవారం నాడు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకుతెలుపు తు ప్రజా జ్యోతి కి సమాచారం అందించారు. కలసితమైన నీరు త్రాగడం వల్ల గ్రామస్తులకు తలనొప్పి. గొంతువాపు. జ్వరము వంటి వ్యాధులు తరచూ వస్తున్నాయని మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రాజెక్ట్ అధికారికి స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన స్పందించిన దాఖలు లేవని గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామ పర్యటన చేపట్టి పరిస్థితులు తెలుసుకుంటే వాస్తవాలు తెలుస్తాయని. ఎక్కడో అధికారులు ఉంటూ ఆన్లైన్ పాలన చేస్తే. గిరిజనుల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరాడు. లేకుంటే జంతువులు త్రాగే నీరే గ్రామస్తులు గతని వాపోయాడు.

## గొల్జాం గ్రామం రజకులకు మంచినీటి బోరు.. ప్రారంభించిన: సర్పంచ్ సంతోషి.





**విజయనగరం జిల్లా, లక్కవరపుకోట మండలం, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** లక్కవరపుకోట గొల్జాం గ్రామంలో రజకులకు దీర్ఘకాలిన కోరిక నెరవేరింది. గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న గ్రామస్థుల ఆశలకు నీటినింపుగా, సర్పంచ్ తూర్పాటి సంతోషి ఈనాడు మంచినీటి బోరు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈరోజు శ్రీ బొమ్మనమ్మ తల్లి పండగ సందర్భంగా జరిగిన తోలేళ్ళ ఉత్సవం వేడుకలతో పాటు, మరియు రజకులకు మంచినీటి బోరు ప్రారంభించారు. గొల్జాం లోఎంతమంది నాయకులు మారినప్పటికీ, రజకులకి అభివృద్ధికి ప్రాధాన్యం లేకపోయిన నేపథ్యంలో, సర్పంచ్ సంతోషి నిరంతర ప్రయత్నాల వల్ల ఈ ప్రాజెక్టు నెరవేరడంతో రజకులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. "ఇది గ్రామస్థుల సహకారం లేకుండా సాధ్యం కాదు. మా ప్రజల ఆరోగ్యం, సౌకర్యం కోసం మరింత పని చేస్తాను" అని సర్పంచ్ తెలియజేశారు రజకులు సర్పంచ్ సంతోష్ కి వెంకట రామకృష్ణ కి మరియు నాయకులు మరియు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు

## తుగ్గలి శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి భూములకు కౌలు వేలం.. 64 ఎకరాలకు..రు 2,87 లక్షలకు పాడిన రైతులు..ఈ వో.. ఆర్ వీరయ్య




**ప్రజా జ్యోతి తుగ్గలి :** మండల కేంద్రమైన తుగ్గలి శ్రీ చెన్న కేశవ ఆంజనేయ స్వామి భూముల కౌలు సాగుకు సోమవారము మండల కేంద్రమైన తుగ్గలి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర బహిరంగ వేలంలో రైతుల 64 ఎకరాలకు రు. 2.87 లక్షలకు నిర్వహించినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ వీరయ్య విలేకరులకు తెలిపారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం శ్రీ చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవాలయమునకు చెందిన ఈ క్రింది తెలిపిన 767/1 సర్వే నెంబరులో 6.42 ఎకరాలు ను 46 వేలకు,801 సర్వేనెంబర్ లో 8.57 ఎకరాలు రు 17,000, 13 సర్వే నెంబర్లు 29.72 ఎకరాలును రు. 1.50 క్షలకు,13 సర్వే నెంబర్లు 20.72 ఎకరాలును రు. 1.50 లక్షలు, సర్వేనెంబర్ 570/2లో ఉన్న 27.02 ఎకరాలను రు 74,000 రైతులు కౌలు కు పాడినట్లు వారు తెలిపారు. ఈ వేళము హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం 30/87 మేరకు నిర్వహించబడినట్లు వారు తెలిపారు. డిపాజిట్ మొత్తము మూడవ సంవత్సరం కౌలు లో జమ చేసుకొనబడునన్నారు. కౌలు కాలము మూడు సంవత్సరములు 2025 నుండి 2028 సంవత్సరం వరకు ఉంటుందని కార్యనిర్వహణాధికారి వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి ప్రసాదు, సర్పంచ్ గౌరవ సలహాదారు నాగేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ

## గుంతకల్లులో ఘనంగా మినీ మహానాడు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు మే 19 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బలిజ కల్యాణమండపం నందు గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు అధ్యక్షతన మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ హాజరయ్యారు. గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు,కేసీ హరి కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు అనంతరం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి ఎస్ కృష్ణారెడ్డి మినీ మహానాడులో తొమ్మిది తీర్మానాలు ప్రవేశపెట్టారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల్ల ప్రభాకర్ చౌదరి తొమ్మిది తీర్మానాలను ఆమోదించి బలపరిచారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు కరద్వానాలతో ఆమోదం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసారని, పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు కూడా ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు మరియు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని,తెలుగుదేశం పార్టీ అంటేనే పేదల పార్టీ అని పార్టీ మీద అభిమానం తో కేవలం 41రోజుల్లోనే నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు.కచ్చితంగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తానని గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప,నందీశ్వర్, చికెన్ జగన్నాథ్, గుజిరి ఖాజా,కృపాకర్, గుమ్మనూరు వెంకటేష్, గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి

# నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నాటు సారా రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి...

జిల్లా కలెక్టర్ జె, వెంకట మురళి...




**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి) –** జిల్లాలో నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమం అమలుపై అధికారుల చర్యలను కలెక్టర్ పరిశీలించారు. బాపట్ల, చీరాల, స్టువర్టుపురం ప్రాంతాల్లో తనిఖీలకు వెళ్ళినప్పుడు ఎస్.టి యాక్ట్ కేసులు పెడతామని బెదిరింపులు వస్తున్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నాటు సారా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు, కళాజాతాలు, మీడియా ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మకంగా గుర్తించిన 16 గ్రామాల్లో విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ, పోలీసులతో దాడులు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో కఠిన చర్యలు తీసుకోవాలని, డి-అడిక్షన్ సెంటర్లను తనిఖీ చేయాలని జిల్లా రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖలను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పిడి డి ఆర్ డి ఎ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ బట్టు,ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సొంత తల్లిని హత్య చేసిన కూతురు



శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర 17-5-2025 ది న వెంకటరమణపేట గ్రామానికి చెందిన యర్రప్రగడ హరీష్ ఇచ్చిన ఫిర్యాదు పై జరిగిన విచారన లో హరీష్ యొక్క తల్లి ని హరీష్ చెల్లి అయిన రుచిత మరియు స్నేహతులు ముందుగుండ వేసుకున్న ప్రణాళిక ప్రకారము వెంకట లక్ష్మి ని హత్య చేసి వెంకటరమణపేట గ్రామం జంక్షన్ దగ్గర ఉన్న ఆవాల వారి నూతిలో పడేసి నట్లు తెలియడం తో సదురు రుచిత ను ఈ రోజు కోర్టు వారి ఆదేశాల మేరకు జువెనైల్ హోమ్ కు అప్పగించడమైనది.

## తంగిరాల సోనీ ఇంటికి వచ్చిన ప్రజా కవి గోరేటి వెంకన్న




కంచికచర్ల, మే 19 – ప్రజాజ్యోతి కవుల రచనలు ప్రజా జీవితాన్ని, సమాజ చైతన్యాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలని ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న సూచించారు. గోరేటి వెంకన్న సోమవారం కంచికచర్లకు చెందిన కవి, వర్ధమాన రచయిత తంగిరాల సోని ఇంటిలో కొలతసేపు గడిపి సోని రాస్తున్న కవితలు, రచనలు ఆసక్తిగా చదివి అభినందించారు. ఈనెల 18న విజయవాడలో జరిగిన కలేకూరి ప్రసాద్ సభ సక్సస్ చేయడం పట్ల సోనీని ప్రత్యేకంగా అభినందించారు. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కవితలు రచనలు చేయాలని, బడుగు బలహీన వర్గాల బాధలు, వారి జీవిత యథార్థ సంఘటనలు కవితలలో కనిపించాలన్నారు. ఈ సందర్భంగా గోరేటి వెంకన్న సోనీ కుటుంబ సభ్యులతో కొలతసేపు గడిపారు. వెంకన్నకు తంగిరాల సోని కవితా సంపుటి బ్లాక్ వాయిస్ ను అందజేశారు. సాహిత్య కార్యక్రమాల నిర్వహణ బాగున్నదని, మహనీయుల సభలు విజయవంతం చేయడం, పుస్తకాలు ముద్రణ తదితర అంశాలను అడిగి తెలుసుకొని అభినందించారు. కవులు కోయి కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ తాడీ ప్రకాష్ తదితరులు వెంకన్న వెంట ఉన్నారు.

## ఘనంగా నాగలక్ష్మి అమ్మవారి కళ్యాణ మహోత్సవం



కంచికచర్ల, మే 19 – ప్రజాజ్యోతి కంచికచర్ల వసంత కాలనీలో వేంచేసిఉన్న శ్రీమహా విష్ణు సమేత శ్రీనాగలక్ష్మి అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. కంచికచర్ల పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీగా అమ్మవారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధన, అఖండ దీపారాధన, దీక్షాధారణ, నవగ్రహారాధన, త్రయాహినిక దీక్షతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం, అమ్మవారి శ్రీ సూక్త సహిత సర్వదైవత్య, పారమాత్మిక హోమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. సాయంత్రం శ్రీ మహావిష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివార్లకు ఎదురేగి పూలు పండ్లు, నైవేద్యాలు సమర్పించారు. ఆలయ నిర్వాహకులు నన్నపనేని లక్ష్మీనారాయణ లక్ష్మీ దంపతులు, జానకి రామయ్య, నన్నపనేని వెంకట్రామయ్య, నన్నపనేని బుల్లిబాబు, నన్నపనేని బాబు, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నన్నపనేని నరసింహారావు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం మినీ మహానాడుకు పోలవరం నుండి భారీగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు



ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడుకు పోలవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పోలవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ (కొండా), ఎడ్ల వినోద్, ఆకుల రాజా, పట్నాల నారాయణరావు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నియోజకవర్గ కన్వీనర్ బోరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ మినీ మహానాడులో దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు.

## రావు బహదూర్ బిపి శేషారెడ్డి 139 వ జయంతి



**బేతంచెర్ల: మే19(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో ముందుచూపుతో విద్య, వైద్య , ఆధ్యాత్మిక రంగాల్లో సేవలందించిన మహోన్నత వ్యక్తి బీపీ శేషారెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. సోమవారం రావు బహదూర్ బీపీ శేషారెడ్డి 139వ జయంతి సందర్భంగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి , వైఎస్ఆర్సిపి మండల నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బాబు రెడ్డి, మూర్తి జావలి, కాజా హుస్సేన్, గూని నాగరాజు, ఆధ్వర్యంలో శేషారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కన్వీనర్లు, వార్డు మెంబర్లు,మాజీ వార్డ్ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, శేషారెడ్డి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు దాటుతూ....అనంత లోకాలకు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆరేళ్ల వయస్సున్న బాలుడు రోడ్డు ప్రమాదంలో అనంత లోకాలకు చేరుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండలం రంగ నాథ పేట గ్రామానికి చెందిన పే డా డ హరిబాబు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ పోషణ సాగిస్తున్నాడు. సోమవారం చుట్టాల ఇంటికి శ్రీకాకుళం వెళ్లేందుకు తన కుటుంబ సభ్యులతో ఎరుకుల పేట జంక్షన్ వద్ద రోడ్డు దాటారు. ఈ సమయంలో తన కుమారుడైన పేడాడ వెంకట సూర్య యువంత్ ( వయస్సు -6 ) రోడ్డు దాటుతుండగా రాజాం నుండి చిలకపాలెం వెళ్తున్న ద్విచక్ర వాహనం బాలుడిని బలంగా ఢీ కొట్టింది. దీంతో బాలుడు అక్కడిక్కడే సొమ్మసిల్లి పడిపోగా తల వెనుక భాగాన , మొహం పై తీవ్ర గాయాలు అవ్వడం కుటుంబ సభ్యులు గమనించారు. అపస్మారక స్థితికి చేరుకున్న తన కుమారుడ్ని పేడాడ హరిబాబు 108 లో శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందూరు సూర్య యువంత్ మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మనవడు మృతి చెందడంతో సూర్య యువంత్ తాతయ్య పే డా డ సన్యాసి రావు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అతని పిర్యాదు మేరకు స్థానిక ఎస్. ఐ కేసు నమోదు చేసి , సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం బాలుడిని బలంగా ఢీ కొట్టిన గోకర్ణపల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన దారుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ తెలిపారు.

## దళిత విద్యార్థి జీన్స్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి. వెంకటేష్

గుంతకల్లు మే 19 (ప్రజా జ్యోతి): తిరుపతి పట్టణమునందు చదువుకుంటున్న దళిత విద్యార్థి జేమ్స్ పై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దళిత విద్యార్థి జేమ్స్ ను కులం పేరుతో దూషించి చిత్రహింసలు పెట్టి ప్రాణం పోయేలా కొట్టిన నిందితుల ను,సూత్రధారులను తక్షణమే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి శిక్షించాలని, ఇలాంటి దాడులు విద్యావస్థకు ముఖ్యంగా ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పట్టణానీకు ఎంతో అవమానకరం.. దళిత హోం మంత్రి ఉండి కూడా గత ప్రభుత్వం లో మాదిరిగానే దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి..ఇది ఎన్డీఏ. కూటమి ప్రభుత్వానికి అవమానకరం.. కేసు విషయంలో గుంటూరు జిల్లాలో మాజీ ఎంపీ నీ ఒక దళిత ఎంపీ ని ఇంటిలోకి వెళ్లే అరెస్టు చేసిన పోలీసు యంత్రాంగం.. తిరుపతి విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదు అని ఎమ్మార్పీఎస్ ప్రశ్నిస్తుంది. స్వతంత్రం వచ్చిన 70 ఏళ్లుదాటిన దళితుల మీద దాడులు ఆగడం లేదు పంజాబ్ రాష్ట్రం,సిక్కుల ఆత్మ రక్షణ కొరకు ఆయుధాన్ని ధరించే అనుమతి తరహాలోనే దళితుల ఆత్మ రక్షణ కొరకు దేశవ్యాప్తంగా దళితులకు ఆయుధాలను ప్రభుత్వమే. అందించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో ఇరవై ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ప్రభుత్వ ఆమోదం..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..

జిల్లాలో ధాన్యం సేకరణ సమస్యలు లేకుండా చెయ్యాలి..

30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం..

ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ..

బంగారు కుటుంబాల మార్గదర్శికాలకు ప్రణాళిక..



**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రైతులకు మద్దతు ధర కల్పించడంలో భాగంగా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఆమోదించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం అయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డివిజన్, మండల స్థాయి అధికారులతోనూ ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లాలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించాలని జిల్లాకు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. బయట మార్కెట్లో ధాన్యం ధరలు తగ్గడం, అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా ధాన్యం పంట సాగుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచేలా అనుమతులు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు చెప్పారు. స్పందించిన ప్రభుత్వం తాజాగా 25వేల మెట్రి టన్నుల ధాన్యం సేకరణకు అనుమతులు ఇచ్చిందన్నారు. తాజా అనుమతులతో జిల్లాలో మొత్తంగా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పి-ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలు మార్గదర్శిలను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ వెంకటం మురళి ఆదేశించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శిలు అందించే సహాయం ఎలా చేరవేయాలో ప్రణాళికల రూపొందించాలన్నారు. నీటి తీరువా వసూలు జిల్లాలో 19 కోట్లు లక్ష్యం కాగా, గడచిన పది రోజుల్లో రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలో 75 లక్షలు, బాపట్ల డివిజన్ లో 27 లక్షలు, చీరాల డివిజన్ లో 11 లక్షలు వసూలు చేశామన్నారు. మిగిలినవి లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద పట్టణాలలో 2,500 యూనిట్లను స్థాపించాలని మున్సిపల్ కమిషనర్లకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో సూర్య ఘర్ యూనిట్ల స్థాపన ప్రతి ఎంపీడీవో కి 1500 యూనిట్లను లక్ష్యంగా ఇచ్చామన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలని సూచించారు. వాహనాలకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోగలమన్నారు. రీ సర్వే ప్రక్రియ క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా ఆర్డీవోలు, తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గృహ నిర్మాణ లక్ష్యాలు వేగంగా పూర్తయ్యేందుకు పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం ఉండరాదన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎలక్షన్ లో పాల్గొన్న నరసాపురం జిల్లా పార్టీ అధ్యక్షులు



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎలమంచిలి మండలం ఎంపీపీ ఎలక్షన్ లో పాల్గొన్న నరసాపురం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు ,ప్రతిపాదు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %d% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%d% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు %ఎక్రీ%% కావూరు శ్రీనివాస్ , పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి ,దత్తాత్రేయ వర్మ గారు, బుచిరాజు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## విపత్తుల అవగాహన వలన నష్టాలను తగ్గించవచ్చు...



**ప్రజా జ్యోతి (బూర్జ)** మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ కార్యాలయంలో విపత్తుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రవళిక మాట్లాడుతూ రానున్న నాలుగు రోజుల్లో ఈదురు గాలులతో గద్దనతో కూడిన వర్షాలు ఉన్నందున ప్రజలు అందరూ కూడ అప్రమత్తంగా ఉండాలని ,ఉరుములు వచ్చేటప్పుడు అందరూ ఇళ్లల్లోనే ఉండాలని, చెట్ల కింద నిల్చో రాదని, ఆకర్షణ శక్తి ఉన్న వస్తువులు ఏవి తాకరాదని, వర్షం పడుతున్నప్పుడు లేదా పడిన తర్వాత కరెంట్ స్తంభాలు, క్రిందపడి ఉన్న వైర్ల తాకరాదని, ఇంట్లో ఉండే ఎలక్ట్రిక్ పరికరాలను ముట్టుకోకూడదని ఆమె సూచించారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి



**గుంతకల్లు మే 19 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించి, పలుచోట్ల జండా ఆవిష్కరణ లు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధుడు అవిశ్రాంత పోరాట యోధుడు పార్లమెంట్ లో తొలి ప్రతిపక్ష నాయకుడు దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత..ప్రజాసేవ కోసం పిల్లల్ని సైతం వద్దనుకున్న మహా నేత...వారసత్వంగా వచ్చిన ఆస్తిని పార్టీ కి ఇచ్చిన త్యాగ ధనుడు.ప్రజా గొంతుక గా నిలిచిన గొప్ప పార్లమెంటే రి యన్...పార్లమెంటుకు, అసెంబ్లీకి సైకిల్ పై ఫైళ్ళను కట్టుకుని వెళ్లిన గొప్ప నాయకుడు...తన పేరు కులాన్ని సూచిస్తోందని పుచ్చలపల్లి సుందరరామి రెడ్డిగా ఉన్న పేరును... కులం తోకను తీసేసి సుందరయ్య గా పేరు మార్చుకున్న ఆదర్శనీయుడు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామం సొంత ఊర్లోనే మొదటి సారిగా కుల వివక్షత పై పోరాటం చేసి దళితులను సొంత ఊరిలోని బావిలో నీరు తాగించడం మరియు రైతు కూలి సంఘం పెట్టిన నాయకుడు.. 1964లో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నుండి విడిపోయి... భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఏర్పడిన వృద్ధ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం విమేమి చేస్తే బావుంటుందో నని వాటన్నిటిని గ్రంధస్థం చేసిన రచయిత..నైజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన పోరాట యోధుడు...ఇలా ఎన్ని చెప్పినా... తరగని జీవిత చరిత్ర ఆయనిది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, సురేంద్ర, పట్టణ నాయకులు డి శ్రీనివాసులు, ఉలిగప్ప, తిమ్మప్ప,ఎస్ కే యం భాష, చంద్రశేఖర్,ఓబులేసు,శాషా, అబ్దుల్ల,సూరి,రామునాయక్, షబ్బీర్,జయమ్మ,ఖాదర్, ఈరన్న,సుగుణ,షకీరా, సరస్వతి,కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ అర్జీలపై ఆడిట్..

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి..



**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పి జి ఆర్ ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. 170 దరఖాస్తులు నమోదయ్యాయి. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ సావధానంగా విన్నారు. వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కొన్నిటిని క్షేత్రస్థాయి పరిశీలనకు, మరికొన్నింటిని విచారించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పరిష్కారమైన అర్జీకి సంబంధించిన ఫిర్యాదుదారుడి ఇంటి వద్దకు వెళ్లి ఫోటో అప్ లోడ్ చేయాల్సి ఉంటున్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. పీజీ ఆర్ ఎస్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో యాభై వినతులు...



**బాపట్ల మే 18 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన 50 మంది అర్జీదారులు తమ సమస్యలను స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించారు.కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్తి వివాదాలు వంటి పలు సమస్యలపై వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి, అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని ఎస్పీ తుషార్ డూడి స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పోలీసులు అంకిత భావంతో వ్యవహరించాల్సిన అవసరముందని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బాపట్లకు కమిషనర్ పిలుపు...



**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) –** బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, విక్రయిస్తున్న షాపులలో సోమవారం సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా అపరాధ రుసుం విధిస్తామని కమిషనర్ రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కావాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలే తెలుగుదేశం బలం...

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు...

### మహానాడులో కదం తొక్కిన తెలుగుదేశం కార్యకర్తలు...



**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యం వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవలి కాలంలో మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. కార్యకర్తలే బలం ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బలగం కార్యకర్తలే అని, వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలిసి విజయం సాధించాలని నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, నాలుగు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళా కమిటీ నాయకులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనెల 21న జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం..

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి..



**బాపట్ల, మే 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్(** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం ఈ నెల21వ తేదీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ సమీక్ష సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై పూర్తి సమగ్ర సమాచారంతో కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటన విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**కరీంనగర్ :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూడాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజ్ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.



**ప్రజావాణికి 319 దరఖాస్తులు:** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడిక క్కడే పరిష్కరించారు

# భవిష్యత్ మళ్ళీ బిఆర్ఎస్‌దే

**కొడిమ్యాల :** మళ్ళీ భవిష్యత్ బి ఆర్ ఎస్ దే నని మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం కొండగట్టు దర్శనానికి వస్తూ బృందావనం రిసార్ట్ లో బీ ఆర్ ఎస్ లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు.అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని, మళ్ళీ కేసీఆర్ యే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.గతబిఆర్ఎస్ సర్కారు గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమ అభివృద్ధి ప్రతి గ్రామంలో గుర్తు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలోమాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులుపులి వెంకటేష్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాల్లు, దావా వసంత, తుల ఉమా, కొడిమ్యాల, మల్యాల మాజీ జెడ్పిటిసిలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, కొండపల్కల రామ్మోహన్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, బోయినపల్లి, రామడుగు, మల్యాల పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, జీతేందర్ రెడ్డి, జనగాం శ్రీనివాస్, నియోజకవర్గంలోని పాక్స్ చైర్మన్లు బోయినపల్లి మధుసూదన్ రావు, ఆయిల్నేని సాగర్ రావు, దూలం బాలాగౌడ్, పోలు రాజేందర్, విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ జావా



మధుసూదన్ రెడ్డి, నాయకులు చిలుక రవీందర్, నాగి శేఖర్, కొంకటి శేఖర్, కొత్తూరి స్వామి, బండపల్లి అంజన్ కుమార్, కాయిత రాజు,లింగాగౌడ్, రమేష్ గౌడ్, ఏగుర్ల తిరుపతి గరిగంటి మల్లేశం బొద్దురమేష్, నరేష్,రొడ్డ శరత్, చిర్ర సుధాకర్, సురభి సాగర్ రావు, పోచయ్య, దేవయ్య, మల్లయ్య, లక్ష్మణ్, చంద్రశేఖర్,రాకేష్, సల్మాన్, చందు, గంగ రాజం, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు

# అరటిపండ్లు కొనేముందు!



అరటిపండ్లపై చిన్న ఎరుపు రంగు మచ్చలు కనిపిస్తే ఆ పండు మరింత రుచిగా ఉండవచ్చు. కాబట్టి అలాంటి అరటిపండ్లను కొనడానికి వెనుకాడకూడదు. ఈ ఎరుపు మచ్చలు పండు బాగా పండి, తియ్యగా ఉంటుందని సూచిస్తాయి. అంతేకాకుండా కొన్నిసార్లు ఇలాంటి మచ్చలున్న అరటిపండ్లు తక్కువ ధరకే లభిస్తాయి. మార్కెట్‌లో ఏడాది పొడవునా అరటిపండ్లు అందుబాటులో ఉంటాయి.. వాటిలో వెయ్యికి పైగా రకాలు ఉన్నాయి. కాబట్టి మనకు ఒక ప్రత్యేకమైన అరటిపండు రకం తప్పకుండా ఉంటుంది. ఒకే రకం అరటిపండును ప్రతిరోజూ తిన్నా.. అన్ని రకాలను రుచి చూడటానికి కొంత సమయం పడుతుంది. ప్రకృతి మనకు అనేక రకాల అరటిపండ్లను అందించింది. వాటిని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని చిట్కాలు పాటిస్తే.. మంచి అరటిపండ్లు తక్కువ ధరకు పొందవచ్చు.మీరు మార్కెట్‌కు వెళ్లినప్పుడు తాజాగా, పచ్చగా ఉన్న అరటిపండ్లను చూస్తారు. పక్కనే మరొక దుకాణంలో బాగా పండిన, చిన్న ఎర్రటి మచ్చలు కలిగిన అరటిపండ్లు కూడా ఉంటాయి. చాలా మంది చూడటానికి బాగున్న కొత్త అరటిపండ్లను కొనడానికి మొగ్గు చూపుతారు. అయితే చిన్న ఎర్రటి మచ్చలున్న అరటిపండ్లు ఆరోగ్యకరమైనవిగా ఉండే అవకాశం ఉంది. అవి బాగా పండి రుచిగా కూడా ఉంటాయి.మీరు మార్కెట్‌లో వెంటనే తినడానికి సిద్ధంగా ఉన్న అరటిపండ్లను అడగండి. అలా అడిగితే దుకాణదారుడు వాటిని సగం ధరకే ఇవ్వవచ్చు. దీనికి కారణం మచ్చలు ఉన్న పండ్లు సాధారణంగా త్వరగా అమ్ముడుపోవు. ఒకవేళ వాటిని నిల్వ చేసినా మరుసటి రోజు వాటి అమ్మకాలు తగ్గుతాయి. అలాంటప్పుడు వాటిని పారవేయాల్సి వస్తుంది లేదా ఆవులకు ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి మచ్చలున్న అరటిపండ్లను కొనడం వల్ల దుకాణదారునికి కూడా లాభదాయకంగా ఉంటుంది. చిన్న ఎర్రటి మచ్చలున్న అరటిపండ్లు సాధారణ అరటిపండ్లతో పోలిస్తే ఆరోగ్యానికి మరింత మంచివని కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. జంతువులపై జరిపిన కొన్ని పరిశోధనల ప్రకారం ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని కనుగొనబడింది. నిపుణులు కూడా ఇలాంటి అరటిపండ్లు తినడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కొంతవరకు తగ్గవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ విషయంపై మరింత లోతైన పరిశోధనలు జరగాల్సి ఉంది.మచ్చల అరటిపండ్లలో ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కణాలు క్యాన్సర్ గా మారకుండా ఆపుతాయి. ఫైబర్ వల్ల మన ప్రేగులు ఆరోగ్యంగా ఉంటాయి. పెద్దప్రేగు క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులు తగ్గించేందుకు సహాయపడుతుంది. విటమిన్ సి, విటమిన్ బి6, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఫైబర్, పొటాషియం కలిసి జీర్ణక్రియను బాగుచేస్తాయి. చర్మంపై మచ్చలు, మొటిమలు తగ్గడంలో కూడా సహాయం చేస్తాయి. మచ్చలు పెద్దగా, నల్లగా మారిన అరటిపండ్లు చెడిపోయి ఉంటాయి. అందువల్ల ఆ అరటిపండ్లు వదిలేయండి. చిన్న ఎర్రటి మచ్చలు ఉన్న అరటిపండ్లు కొనండి. అవి మంచి పండ్లు, తక్కువ ధరకు లభిస్తాయి. ప్రతి రోజూ 1 లేదా 2 అరటిపండ్లు తినడం మంచిది. కానీ డయాబెటిక్ వారు అరటిపండు తిన్న తర్వాత రక్తంలో చక్కెర ఎక్కువవుతుందని చూసుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తినేటప్పుడు ఎన్ని తినాలో డాక్టర్‌ని అడగాలి.

# పండ్లు ఆరోగ్యానికి మంచివే కానీ?



పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు రక్తంలోని చక్కెర స్థాయిలపై ఒకే విధమైన ప్రభావం చూపవు. కొన్ని పండ్లలో చక్కెర ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునేవారు పండ్లను ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పండ్లలో సహజంగా ఫ్రక్టోజ్, గ్లూకోజ్ రూపంలో చక్కెరలు ఉంటాయి. ఇవి ప్రాసెస్ చేసిన చక్కెరల కంటే భిన్నమైనవి. పండ్లలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల చక్కెర నెమ్మదిగా రక్తంలోకి శోషించబడుతుంది. అందువల్ల పండ్ల రసాలు, చక్కెర కలిపిన స్వీట్ల కంటే నేరుగా పండ్లు తినడం ఆరోగ్యకరమైనది. అయినప్పటికీ కొన్ని పండ్లలో ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొవ్వు కాలేయం, ఇన్సులిన్ నిరోధకత, బరువు పెరగడం, కొందరిలో ట్రైగ్లిజరైడ్స్ పెరగడానికి దోహదం చేయవచ్చు. అందువల్ల, పండ్లను ఎంచుకునేటప్పుడు శ్రద్ధ వహించడం ముఖ్యం. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారు తక్కువ +× కలిగిన పండ్లను తీసుకోవడం మంచిది. ఈ పండ్లు చక్కెర స్థాయిలను గణనీయంగా పెంచకుండా అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఉదాహరణకు.. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీలు, బ్లాక్బెర్రీలు వంటి బెర్రీలలో చక్కెర తక్కువగా, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. యాపిల్స్ లో ఫైబర్, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. బేరి పండ్లలో ఫైబర్ అధికంగా ఉండి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. చెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా, చక్కెర తక్కువగా ఉంటాయి. పీచెస్ తక్కువ చక్కెరను కలిగి ఉండి విటమిన్ ఎ, సి ని అందిస్తాయి. ప్లమ్స్ లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కివి పండ్లలో విటమిన్ సి, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. నారింజ పండ్లు రిఫ్రెష్ గా ఉండటమే కాకుండా విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి స్థిరంగా ఉంటుంది. జీవక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అరటిపండు, మామిడి, ద్రాక్ష, పైనాపిల్, పుచ్చకాయ, ఎండిన పండ్లు (ఎండుద్రాక్ష, ఖర్జూరం వంటివి), అలాగే పండ్ల రసాలు (100 శాతం స్వచ్ఛమైనవి కూడా) వంటి కొన్ని పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ పండ్లను మితంగా తీసుకోవడం మంచిది. పండ్లు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి అయినప్పటికీ రక్తంలో చక్కెర స్థాయిల విషయంలో జాగ్రత్త వహించడం అవసరం. తక్కువ +× కలిగిన పండ్లను ఎక్కువగా తీసుకోవడం, ఎక్కువ చక్కెర ఉన్న పండ్లను మితంగా ఉపయోగించడం మంచిది. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ శరీరానికి తగిన ఆహారం గురించి వైద్య నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఉదయం లేవగానే ఈ నీళ్లు తాగితే మస్తు ఎనర్జీ!



పసుపు మనం వంటల్లో వాడే సాధారణ పదార్థం. కానీ దీన్ని నీటితో కలిపి తాగితే శరీరానికి మంచి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే రోగనిరోధక శక్తి బలపడుతుంది. శరీరం లోపలికి శుభ్రత వస్తుంది. ఇది సహజంగా వ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది.పూర్వకాలంలో పెద్దలు నీటిని రాగి పాత్రల్లో నిల్వ చేసే వారు. వారి దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యానికి ఇది ఒక కారణం. రాగిలోని ఖనిజాలు నీటిలో కరిగిపోవడం వల్ల ఆ నీరు తాగితే శరీరం శక్తిని పొందుతుంది. అంతేకాకుండా ఇది సహజంగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ శరీరంలో వాపులు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలపై ప్రభావితం చూపుతుంది. అలాగే రాగిలో ఉండే గుణాలు శరీరంలోని జీవకణాలకు అవసరమైన శక్తిని ఇస్తాయి. ఈ రెండు కలిస్తే రోగనిరోధక శక్తి మెరుగవుతుంది.పసుపులో ఉండే పదార్థాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఇది చదువుకునే పిల్లలకు కూడా మేలు చేస్తుంది.రాగి నీరు పేగుల పని తీరును మెరుగుపరుస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. పొట్టలో ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది.పసుపు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. ఇది లోపల నుంచి రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. రాగిలో ఉండే ఖనిజాలు చర్మానికి కొత్త కణాలను తయారు చేయడంలో సహాయపడతాయి.శరీరానికి అవసరమైన ఐరన్ ను గ్రహించడంలో రాగి నీరు ఉపయోగపడుతుంది. ఇది రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రత్యేకించి పిల్లలు, గర్భిణులు దీని వల్ల మంచి ఫలితాలు పొందగలుగుతారు.రోజూ ఉదయం ఒక గ్లాసు నీటిని రాగి సీసాలో నుంచి తీసుకొని అందులో చిటికెడు పసుపు కలిపి తాగాలి. ఇది శరీరానికి సహజ శుద్ధిని కలిగిస్తుంది. రోజూ అలవా టుగా మార్చుకుంటే శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఈ అలవాటుతో ఎక్కువ ఖర్చు లేకుండానే ఆరోగ్యంగా ఉండొచ్చు. మందులపై ఆధారపడాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది. ఇది సహజంగా శరీర శ్రేయస్సును పెంచుతుంది. ఈ విధంగా రాగి సీసాలో నిల్వ చేసిన పసుపు నీరు తాగడం వలన శరీరానికి విశేష ప్రయోజనాలు లభిస్తాయి.

# వారానికి ఒకసారైనా ఐస్ బాత్ ట్రై చేయండి!



చల్లటి నీటిలో స్నానం చేయడం కాస్త పిచ్చితనంగా అనిపించవచ్చు, కానీ ఐస్ బాత్ లేదా చల్లని స్నానాలు మీ శరీరానికి, మనస్సుకు అద్భుతాలు చేస్తాయి. వారానికి ఒకసారి ప్రయత్నించవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది. ఐస్ బాత్ వల్ల మీ శరీరం ఉత్తేజితమవుతుంది. రక్తం ఉరకలెత్తుతుంది.చల్లటి నీటిలో స్నానం చేయడం కాస్త పిచ్చితనంగా అనిపించవచ్చు, కానీ ఐస్ బాత్ లేదా చల్లని స్నానాలు మీ శరీరానికి, మనస్సుకు అద్భుతాలు చేస్తాయి. వారానికి ఒకసారి ప్రయత్నించవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది. ఐస్ బాత్ వల్ల మీ శరీరం ఉత్తేజితమవుతుంది. రక్తం ఉరకలెత్తుతుంది. సహజమైన శక్తిని అందిస్తుంది. తాజాగా ఉన్న ఫీలింగ్ అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట చేస్తే రోజంతా ఎనర్జటిక్‌గా ఉంటారు. ఐస్ బాత్ వాస్తవానికి మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఇది మీ నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది, మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. రాత్రిపూట సులువుగా, హాయిగా నిద్రపోతారు. మీరు వ్యాయామం చేస్తుంటే లేదా కండరాలు నొప్పిగా అనిపిస్తే ఐస్ బాత్ సహాయపడుతుంది. చల్లటి నీరు మంటను తగ్గిస్తుంది, మీ కండరాలు వేగంగా కోలుకోవడానికి, నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఐస్ బాత్ వల్ల మీ రక్త నాళాలు బిగుతుగా మారి తర్వాత వదులవుతాయి. దీనివల్ల రక్త ప్రసరణ మెరగవుతుంది. కాలక్రమేణా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. మీ మూడ్‌కు ఐస్ బాత్ బూస్ట్‌లా పనిచేస్తుంది. ఐస్ బాత్ మరీ చల్లగా అనిపించవచ్చు. కానీ ఇది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. మీ మెదడులో ఎండార్ఫిన్లు వంటి ఫీల్-గుడ్ రసాయనాల విడుదలను ప్రేరేపిస్తాయి, ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి కూడా ఐస్ బాత్ అద్భుతంగా పనిచేస్తుంది. మీ శరీరం చల్లగా ఉన్నప్పుడు, వెచ్చగా ఉంచటానికి ఇది ఎక్కువ శక్తిని బర్న్ చేస్తుంది. ఇది మీ జీవక్రియను పెంచడానికి, కాలక్రమేణా బరువు తగ్గించే లక్ష్యాలకు చేరువ కావడానికి సాయం చేస్తుంది. ఐస్ బాత్ మీ రోగనిరోధక ప్రతిస్పందనను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనివల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశం తక్కువ. ఇది మీ శరీరానికి కొంచెం 'షాక్' ఇస్తుంది. ఇది వైరస్, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడుతుంది.

# ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే నొప్పులన్నీ మాయం!



ప్రస్తుత రోజుల్లో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. ఇది శరీరంలో ప్యూరిన్ అనే పదార్థం విరిగినప్పుడు ఏర్పడుతుంది. ఈ పదార్థం రక్తంతో కలిసి మూత్రపిండాలకు చేరుతుంది. సాధారణంగా యూరిన్ ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ శరీరం నుంచి అది పూర్తిగా బయటకు పోకపోతే దాని మోతాదు పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు శరీర కీళ్లలో నొప్పి మొదలవుతుంది. ఒక్కొక్కసారి కూర్చోవడం, లేవడం కూడా కష్టంగా మారుతుంది. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు గుండె సమస్యలు, రక్తపోటు, మూత్రపిండాల్లో రాళ్లు, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు కూడా వస్తాయి. అందుకే దీనిని త్వరగా నియంత్రించడం అవసరం.దీన్ని తగ్గించేందుకు సహజమైన మార్గాల్లో కాకరకాయ రసం ఒకటి. దీని రసం తాగితే యూరిక్ యాసిడ్ కి మంచి నియంత్రణ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది.కాకరకాయలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరోటిన్ వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్ కి తోడు గౌట్ అనే సమస్యపై పోరాడతాయి. ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇది సహాయపడుతుంది. కాకరకాయ మధుమేహం ఉన్నవాళ్లకు కూడా చాలా ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే పదార్థాలు ఇన్సులిన్ లాంటి పని చేస్తాయి. ఫలితంగా శరీరంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. విటమిన్-ూా, జ, బీటా కెరోటిన్, ఖనిజాలు, ఫైబర్ ఇందులో సమృద్ధిగా ఉంటాయి.ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో అర కప్పు కాకరకాయ రసం తాగితే మంచిది. చేదు తక్కువ చేయాలంటే కొద్దిగా నల్ల ఉప్పు లేదా నిమ్మరసం కలపాలి. ఇలా తాగితే గౌట్, ఆర్థరైటిస్ సమస్యలపై లాభం ఉంటుంది. ఇష్టపడని వాళ్లు కూరగాయల రూపంలో కాకరకాయ తినవచ్చు. తొలుత బాగా కడగాలి.. తరువాత ముక్కలుగా కట్ చేసి ఆరబెట్టాలి. ఆ తర్వాత మెత్తగా పొడి చేసుకుని ప్రతి ఉదయం ఒక టీస్పూన్ గోరువెచ్చని నీటితో తాగాలి. కాకరకాయ రసం యూరిక్ యాసిడ్ తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహం ఉన్నవాళ్లకూ ఇది మంచిది. ఇంట్లోనే సులభంగా లభించే ఈ చేదు కూర శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుంది.

## బిజినెస్

### త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు



మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్‌బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

### స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..



గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఇటీవల లక్ష రూపాయలు దాటిన గోల్డ్ ధర.. ప్రస్తుతం దిగి వచ్చింది. మీరు బంగారం కొనాలని చూస్తే మే 19వ తేదీన బంగారం ధరల గురించి తెలుసుకోండి. సోమవారం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పు లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా దేశీయంగా 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 87,190 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 95,120 రూపాయల వద్ద కొనసాగుతుంది. అలాగే వెండి ధర విషయానికొస్తే 96,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ87,190 ఉండగా, 24 క్యారెట్ల తులం ధర రూ.95,120 వద్ద ఉంది. ఇక ఢిల్లీ ధర విషయానికొస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,340 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,270 ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 87,190 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,120 ఉంది.గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. ప్రజలు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా స్టాక్ మార్కెట్ వంటి ఎంపికలను ఇష్టపడతారు ఎందుకంటే వాతావరణం బాగున్నప్పుడు, ప్రజలు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. దీనితో పాటు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి నెలకొంటుందనే ఆశ, భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ముగిసిన వార్త కూడా బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. అంతేకాకుండా, డాలర్ ధర పెరుగుదల, స్టాక్ మార్కెట్ పెరుగుదల కూడా బంగారం మెరుపును తగ్గించాయి. అయితే, కొన్ని రోజుల క్షీణత తర్వాత, ఆ ధోరణి మళ్ళీ పెరుగుతోంది.

# అప్పుల ఊబిలో జెన్‌కో

రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్‌కో) అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బొగ్గు అందించే సంస్థలకు, సరఫరా చేసే కంపెనీలకు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకుంది. జెన్‌కో నుంచి విద్యుత్‌ను వాడుకుంటున్న డిస్కంలు నిధులను మాత్రం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో అప్పులతోనే సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడుతోందని అధికారులు చెబుతున్నారు. సుమారు రూ.30 వేల కోట్ల వరకు జెన్‌కో అప్పుల్లో ఉంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. విజయవాడలోని నార్లా తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్), నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్‌డిఎస్‌టిపిపి), కడపలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్(ఆర్‌టిపిపి) ఉన్నాయి. వీటికి తెలంగాణలోని సింగరేణి, ఒడిశాలోని మహానది బొగ్గు గనుల నుంచి బొగ్గు రావాలి. రైల్వే లైన్ల ద్వారా, షిప్‌ల ద్వారా గానీ బొగ్గు చేరుతోంది. ఈ సరఫరా చేసే కంపెనీలకు జెన్‌కో వేల కోట్లల్లో బకాయిలు ఉంది. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో బకాయిలు పెట్టలేదని అధికారులు చెబుతున్నారు. కోల్ కంపెనీలతో పాటు గనుల నుంచి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు కూడా పెద్ద మొత్తంలో బకాయి పడింది. దీంతో ప్లాంట్లకు చేరాల్సిన బొగ్గు ఆలస్యమవుతోంది. నెల్లూరులోని కృష్ణపట్నం పోర్ట్ నుంచి ఆర్‌టిపిపికి సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు సుమారు రూ.200కోట్ల వరకు జెన్‌కో బకాయి పడి ఉంది. ఈ బకాయి పేరుకుపోవడంతో ఆ కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆర్‌టిపిపికి సరఫరా తగ్గడంతో ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. ఎన్‌టిటిపిఎస్‌లో 10 రోజులకు, ఎస్‌డిఎస్‌టిపిఎస్‌లో 6 రోజులకు సరిపడ బొగ్గు ఉంది.ఆర్‌టిపిపిలో ఒక్క రోజుకు కూడా సరిపోయే బొగ్గు లేకపోవడం గమనార్హం. ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయి. 210 యూనిట్లు 5తో పాటు 600 యూనిట్ ఒకటి ఉంది.ఒక రోజుకు 28,500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఇక్కడ అవసరం. కానీ అక్కడ కేవలం 17,109 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. గనుల నుంచి వచ్చిన బొగ్గును కోల్ స్టోరేజ్‌లో ఉంచి ప్లాంట్లలో వాడతారు. కానీ బొగ్గు లేకపోవడంతో వచ్చింది వచ్చినట్లే నేరుగా ఉపయోగిస్తున్నారు. ప్లాంట్ అధికారులు మాత్రం రైల్వే ర్యాకులు వస్తున్నాయని, బొగ్గు పరిస్థితి మెరుగుపడుతుందని చెబుతున్నారు. కొరత వల్ల ప్లాంట్‌లో ఉత్పత్తి కూడా తగ్గింది. ప్లాంట్ సామర్థ్యం 1650 మెగావాట్లు కాగా శనివారం 900 మెగావాట్ల ఉత్పత్తే వచ్చినట్లు సమాచారం.

# బంగ్లా ఆంక్షలకు ప్రతి ఆంక్షలు



భారత-బంగ్లాదేశ్ మధ్య వైరం ముదురుతోంది. ఆ దేశం నుంచి దిగుమతయ్యే రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువుల దిగుమతులను భూమార్గం ద్వారా కాకుండా కోల్‌కతా లేదా ముంబై సమీపంలోని నవసేనా రేవుల ద్వారా మాత్రమే అనుమతిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత నూలు, బియ్యం దిగుమతులతో పాటు అనేక వస్తువులపై బంగ్లాదేశ్ ఇటీవల ఇదే తరహా ఆంక్షలు విధించింది. ఎవరైనా భారత ఎగుమతిదారు భూమార్గం ద్వారా బంగ్లాదేశ్‌కు సరుకులు ఎగుమతి చేయాలంటే ప్రతి కిలోమీటరుకు టన్నుకు 1.8 టాకాల చొప్పున ప్రత్యేక ఫీజు విధించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లా దిగుమతులపై ఈ ఆంక్షలు విధించింది. ఈ నిషేధం ప్రభావం మన దేశానికి బంగ్లాదేశ్ చేసే 42 శాతం (77 కోట్ల డాలర్లు) ఎగుమతులపై ఉంటుందని అంచనా. నిషేధం ప్రభావం ఈశాన్య రాష్ట్రాలు, దేశంలో ఇతర ప్రాంతాల్లో రెడీమేడ్ దుస్తులు తయారు చేసే దేశీయ ఎంఎసఎంఈలకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. నిజానికి బంగ్లాదేశ్ చౌకగా చైనా నుంచి వస్త్రాలు దిగుమతి చేసుకుని వాటిని దుస్తులుగా మార్చి మన దేశానికి జీరో డ్యూటీతో ఎగుమతి చేస్తోంది. దీనికి చెక్ పెట్టాలని దేశీయ పరిశ్రమ ముఖ్యంగా ఎంఎసఎంఈలు ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 'మేము ఎప్పటి నుంచో దీని గురించి అడుగుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం దేశీయ పరిశ్రమకు ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం' అని దుస్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) జాతీయ వైస్ చైర్మన్ ఏ శక్తివేల్ అన్నారు. ఈ పరస్పర ఆంక్షలతో బంగ్లాదేశ్ అధికంగా నష్టపోతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ దేశ ప్రధాన ఎగుమతులైన దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను భూమార్గం ద్వారా కోల్‌కతా, లేదా ముంబైకి తరలించి విదేశాలకు ఎగువుమతి చేసేది. దీంతో ఈ రేవులు బంగ్లాదేశ్ సరుకులతో నిండిపోయి తమ సరుకులు నిల్వ చేసేందుకు కనీసం చోటు కూడా దొరకడం లేదని భారత ఎగమతిదారులు ఎప్పటి నుంచో ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని పడగొట్టి మహ్మద్ యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టాక అక్కడ భారత వ్యతిరేకత ప్రబలిపోయింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై ఆర్థిక యుద్ధాన్ని తీవ్రం చేస్తోంది.

## ఒకప్పుడు నెట్ బౌలర్.. ఇప్పుడు ఆర్సీబీ ప్రధాన పేసర్!



ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి టైటిల్‌పై గురి పెట్టింది. గతంలో మూడుసార్లు ఆఖరి మెట్టుపై తడబడిన ఆర్సీబీ ఈసారి కప్ కలను సాకారం చేసుకోవాలనే కసితో ఉంది. అందుకోసమే.. కీలకమైన ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు పేస్ దళాన్ని పటిష్టం చేసుకునే పనిలో పడింది. లీగ్ మ్యాచ్‌ల తర్వాత ప్రధాన పేసర్లు లుంగి ఎంగిడి జట్టును వీడనున్న నేపథ్యంలో అతడి స్థానాన్ని పేస్ సంచలనంతో భర్తీ చేసింది. జింబాబ్వేకు చెందిన బ్లెస్సింగ్ ముజరబనికి తమ స్క్వాడ్‌లో చోటు కల్పించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ యాజమాన్యం సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'ఆరు అడుగుల 8 అంగుళాల పొడవుండే బ్లెస్సింగ్ ముజరబని తాత్కాలిక ప్లేయర్‌గా స్క్వాడ్‌తో కలువనున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్క్వాడ్‌కు ఎంపికైన లుంగి ఎంగిడి మే 26న స్వదేశం వెళ్లనున్నాడు. అతడి స్థానంలో 28 ఏళ్ల ఈ జింబాబ్వే పేసర్ ప్లే ఆఫ్స్ మ్యాచులు ఆడనున్నాడు' అని ఆర్సీబీ తెలిపింది. ఈమధ్యే బంగ్లాదేశ్‌పై 10 వికెట్లతో మెరిసిన బ్లెస్సింగ్ తొలిసారి ఐపీఎల్‌లో తన పేస్ పవర్ చూపించేందుకు సిద్ధమవుతున్నాడు.

**లక్నో నెట్ బౌలర్‌గా**

ఇంతకుముందు ఈ స్పీడ్‌స్టర్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అప్పుడు లక్నో హెడ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ ప్రస్తుతం ఆర్సీబీకి కోచింగ్ ఇస్తున్నాడు. అప్పుడు బ్లెస్సింగ్‌తో ఉన్న పరిచయం, అతడి ఫామ్ దృష్ట్యా స్క్వాడ్‌లోకి తీసుకునేందుకు బెంగళూరు యాజయాన్యం అంగీకరించింది.

**ఇంగ్లండ్ టెస్టు తర్వాత**

టీ20ల్లో బ్లెస్సింగ్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకూ 7.28 ఎకనామీతో 127 వికెట్లు పడగొట్టాడీ పొడగరి పేసర్. అత్యుత్తమ ప్రదర్శన 3-8. జింబాబ్వే జట్టులో కీలక ఆటగాడిగా మారిన బ్లెస్సింగ్ ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల మ్యాచ్ ఆడనున్నాడు. మే 22 నుంచి మే 25 వరకు జరిగే ఈ గేమ్ తర్వాత అతడు ఆర్సీబీ స్క్వాడ్‌లో చేరుతాడని సమాచారం. జింబాబ్వేకు చెందిన ఈ యువ పేసర్ ప్లే ఆఫ్స్ పోరులో సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. ఇప్పటికే జోష్ హేజిల్‌వుడ్ దూరం కావడంతో భువనేశ్వర్ జతగా.. ముజరబని నిప్పులు చెరగనున్నాడు.

## స్పోర్ట్స్

### 'అవన్నీ రూమర్సే.. ఇంకా నిర్ణయం తీసుకోలేదు'



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే అన్ని క్రికెట్ టోర్నీలకు దూరంగా ఉండాలని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన మంత్రి మొహిసిన్ నఖ్వీ ఏసీసీ చైర్మెన్‌గా ఉండడంతో భారత క్రికెట్ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ జట్ల ఆసియా కప్ నుండి వైదొలుగుతున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. "ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ జట్ల ఆసియా కప్ రెండు ఏసీసీ ఈవెంట్‌లలోనూ పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుందన్న వార్తలు మా దృష్టికి వచ్చాయి. ఈ రోజు ఉదయం నుంచి ఇదే ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ నిరాధరమైన వార్తలు. బీసీసీఐ ఇప్పటివరకు తదుపరి ఏసీసీ ఈవెంట్‌లకు సంబంధించి ఎలాంటి చర్చలు జరపలేదు. అదేవిధంగా ఏసీసీకి ఎటువంటి లేఖ కూడా బీసీసీఐ రాయలేదు. ప్రస్తుతం మా దృష్టింతా ఐపీఎల్, తదుపరి ఇంగ్లండ్ సిరీస్‌లపైనే మాత్రమే ఉంది. ఆసియా కప్ లేదా ఏదైనా ఇతర ఏసీసీ ఈవెంట్‌పైన ఎటువంటి నిర్ణయం తీసుకున్న భారత క్రికెట్ బోర్డు ప్రెస్‌నోట్ కచ్చితంగా విడుదల చేస్తోంది" అని దేవజిత్ సైకియా టైమ్స్ ఆఫ్ ఇం?డియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవజిత్ సైకియా పేర్కొన్నారు. కాగా మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ వచ్చే నెలలో జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో పురుషుల ఆసియా కప్ టోర్నీని నిర్వహిం చనున్నారు. గత ఆసియాకప్ టోర్నీ శ్రీలంక, పాక్‌ల వేదికగా హైబ్రిడ్ మోడల్‌లో జరిగింది.

# పాకిస్తాన్ సరసన గుజరాత్ టైటాన్స్



గుజరాత్ టైటాన్స్ జట్టు పొట్టి క్రికెట్‌లో ఓ అరుదైన రికార్డు సాధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న (మే 18) ఢిల్లీ క్యాపిటల్స్ జరిగిన మ్యాచ్‌లో 200 పరుగుల లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించిన ఈ జట్టు.. పాకిస్తాన్ తర్వాత టీ20ల్లో 200, అంతకుమించిన లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించిన రెండో జట్టుగా నిలిచింది. యావత్ టీ20 ఫార్మాట్ చరిత్రలో ఈ రెండు జట్లే (పాకిస్తాన్, గుజరాత్) ఇప్పటివరకు 200, అంతకుమించిన లక్ష్యాలను వికెట్ కోల్పోకుండా ఛేదించాయి. 2022లో పాకిస్తాన్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో 200కు పైగా లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ఆ మ్యాచ్‌లో నాటి పాక్ కెప్టెన్ అజేయమైన సెంచరీతో (66 బంతుల్లో 110) విధ్వంసం సృష్టించగా.. అతని పార్ట్‌నర్, ప్రస్తుత కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ మెరుపు ఇన్నింగ్స్‌తో (51 బంతుల్లో 88 నాటౌట్) చెలరేగాడు. నిన్నటి మ్యాచ్ విషయానికొస్తే.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. కేఎల్ రాహుల్ (65 బంతుల్లో 112 నాటౌట్‌బీ 14 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదంతొక్కడంతో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో డుప్లెసిస్ 5, అభిషేక్ పోరెల్ 30, అక్షర్ పటేల్ 25, ట్రిస్టన్ స్టబ్స్ 21 (నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, ప్రసిధ్‌కృష్ణ, సాయికిషోర్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్.. ఓపెనర్లు సాయి సుదర్శన్ (61 బంతుల్లో 108 నాటౌట్‌బీ 12 ఫోర్లు, 4 సిక్స్‌లు), శుబ్‌మన్ గిల్ (53 బంతుల్లో 93 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) చెలరేగిపోవడంతో 19 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 205 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో గిల్-సాయి సుదర్శన్ నెలకొల్పిన 205 పరుగుల భాగస్వామ్యం ఐపీఎల్ చరిత్రలో మూడో అత్యుత్తమ ఓపెనిం?గ్ భాగస్వామ్యంగా రికార్డైంది. ఈ సీజన్‌లో గిల్-సాయి జోడీ 839 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి.. లీగ్ చరిత్రలోనే ఓ సీజన్‌లో అత్యధిక పరుగులు జోడించిన భారత జోడీగా రికార్డుల్లోకెక్కింది.



# హైట్ విషయంలో చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. హీరోలతో సమానంగా క్యారెక్టర్ ఉండే కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ నటనతో ఎన్నో అవార్డ్స్ కూడా సొంతం చేసుకున్నారు. కొంతమంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లోనే చాలెంజింగ్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ చాలా మంది కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. రీసెంట్ గా ఓ బ్యూటీ చేసిన రెండు సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. రీసెంట్ గా ఈ యంగ్ బ్యూటీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంది విజయాన్ని అందుకుంది. అయితే చాలా మంది హీరోయిన్స్ లానే తాను కూడా ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదుర్కొన్నా అని తెలిపింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? చేసిన రెండు సినిమాలతో భారీ హిట్ అందుకుంది ఈ అమ్మడు. తమిళ్ లో తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులోనూ డెబ్యూ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టింది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది. వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్. ఆయన డ్యాన్స్‌కి పెద్ద ఫ్యాన్ అని తెలిపింది ఇవానా.ఖ



## 'సూర్య- వెంకీ అట్లూరి' కొత్త సినిమా ప్రారంభం

కోలీవుడ్ హీరో సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా పెట్టాలెక్కింది. సూర్యకు రెట్రో, వెంకీ అట్లూరికి లక్కీ భాస్కర్ చిత్రాలు మంచి విజయాన్ని ఇచ్చాయి. ఇప్పుడు వారిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను తాజాగా ప్రారంభించారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందించనున్నారు. హిట్ ఫిల్మ్ 'సార్' (2023) (తమిళంలో 'వాతి'), దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' సినిమాల కోసం ఇతర భాషలకు చెందిన హీరోలను ఎంపిక చేసుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి.. ఇప్పుడు మళ్లీ తమిళ హీరో సూర్యతో మరో సినిమా ప్లాన్ చేయడం విశేషం. త్వరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఆ టాలీవుడ్ హీరోయిన్‌తో విశాల్ పెళ్లి!

## ముహూర్తం కూడా ఫిక్స్!

కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ పెళ్లిపై మళ్లీ రూమర్లు గుప్పుమంటున్నాయి. త్వరలోనే ప్రముఖ హీరోయిన్ తో కలిసి అతను వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు కోలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, పెద్దలు కూడా అంగీకారం తెలిపారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే వీరు తమ పెళ్లిపై అధికారిక ప్రకటన వినిపిస్తారని పలు స్థానిక, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా ఆ మధ్యన నడిగర్ సంఘం భవనం నిర్మించాకే తన పెళ్లి ఉంటుందని గతంలో విశాల్ ప్రకటించాడు. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో విశాల్ తన పెళ్లి గురించి మాట్లాడాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానన్నాడు. నాది ప్రేమ వివాహమేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తానని అభిమానులతో చెప్పాడు. ఈ క్రమంలో విశాల్ పెళ్లి వార్తలు మరోసారి గుప్పుమంటున్నాయి. అన్నట్లు ప్రచారంలో ఉన్నట్లు విశాల్ తో ప్రేమలో ఉన్న హీరోయిన్ మరోవరో కాదు కబాలి నటి సాయి ధన్సిక. వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నాడన్న వార్త నిజమేనని విశాల్ సన్నిహితులు కూడా చెబుతున్నారు. ఈ రూమర్లకు బలం చేకూరేలా సోమవారం (మే19) సాయంత్రం సాయి ధన్షిక నటించిన యోగి దా సినిమా కార్యక్రమానికి విశాల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నాడు. ఈ ఈవెంట్‌లోనే తనతో సాయి ధన్సిక వివాహ ప్రకటన ఉండొచ్చనే వార్తలొస్తున్నాయి. అంటే మరికొన్ని గంటల్లో దీనిపై ఓ క్లారిటీ రానుందన్నమాట. కాగా సాయి ధన్సిక కబాలి సినిమాతో వెండితెరకు పరిచయమైంది. అందులో రజనీకాంత్ కూతురిగా అద్భుతంగా నటించింది. ఆ తర్వాత తెలుగులో తెరకెక్కిన షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిందీ అందాల తార. ప్రస్తుతం కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో ఎక్కువగా నటిస్తోంది సాయి ధన్సిక.





# అనారోగ్యం బారిన పడ్డ టాలీవుడ్ హీరోయిన్

అప్పట్లో తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన పూనమ్ కౌర్.. ప్రస్తుతం రాజకీయాలు అంటూ తిరుగుతోంది. ఇది కాకుండా ఎప్పుడో ఏదో ట్వీట్ వేస్తూ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తాను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని, అందువల్లే ఇలా మారిపోయానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ప్రైవేట్ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పూనమ్ కౌర్.. ఆయనకు ఓ బహుమతిని అందించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసి.. తన హెల్త్ ప్రాబ్లమ్ గురించి కూడా బయటపెట్టింది. 'గత రెండు రోజులుగా ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నాను. దీని వల్ల ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధి కూడా వచ్చింది. అందుకే శరీరం ఇలా ఉబ్బిపోయింది. యాంటీ బయోటిక్స్ కూడా వాడుతున్నా కదా. అందుకే ఇలా' ?అని పూనమ్ కౌర్ ట్విటర్ లో రాసుకొచ్చింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ పై సెటైర్స్ వేస్తూ ట్వీట్స్ పెడుతూ ఉంటుంది. ఆ మధ్య మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోనూ త్రివిక్రమ్ పై ఫిర్యాదు చేసింది. కానీ ఇదెక్కడ వరకు వచ్చిందో తెలీదు. ప్రస్తుతానికైతే పూనమ్.. నటిగా ఎలాంటి సినిమాలు చేయట్లేదు. కాకపోతే ?అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com